


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 20-07-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 294 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### ప్రధాని నరేంద్ర మోదీ ఏపీకి చేసిన న్యాయమేంటో

# నిగ్గదీయాలి

- రామ్మోహన్‌నాయుడు, గల్లా జయదేవ్‌కు అవకాశం!
- మిగిలిన ఎంపీల అసంతృప్తి
- ఎంపీలతో మాట్లాడిన సీఎం చంద్రబాబు నాయుడు



అమరావతి: తెదేపా అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తమ పార్టీ ఎంపీలతో మాట్లాడారు. రాష్ట్ర విభజన హామీలు నెరవేర్చడంలో విఫలమైన కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ లోక్‌సభలో తెదేపా ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నేడు చర్చకు రానున్న నేపథ్యంలో ఎలా వ్యవహరించాలనే దానిపై ఆయన ఎప్పటికప్పుడు ఎంపీలతో టచ్‌లో ఉంటూ వారికి మార్గనిర్దేశం చేస్తున్నారు. దీనిలో భాగంగా నేడు అవిశ్వాసంపై జరిగే చర్చను తమ ఎంపీలలో ఎవరితో ప్రారంభించాలనే అంశాన్ని తాజాగా వారితో చర్చించారు. ఈ నేపథ్యంలో లోక్‌సభలో అవిశ్వాసం తీర్మానం ప్రవేశపెట్టిన విజయవాడ ఎంపీ కేశినేని నానితో మాట్లాడారు. ప్రతిష్ఠాత్మకమైన అంశం కాబట్టి శుక్రవారం లోక్‌సభలో అవిశ్వాసంపై చర్చను గల్లా జయదేవ్ ప్రారంభిస్తే బాగుంటుందని నానితో ముఖ్యమంత్రి అన్నారు. మధ్యలో వచ్చే అవకాశాన్ని రామ్మోహన్‌నాయుడు, కేశినేని నాని కొనసాగించాలని సూచించారు. దీనిపై నాని సీఎంకు బదులిస్తూ పార్టీ ఎలా నిర్ణయిస్తే అలా నడుచుకుంటానని స్పష్టంచేశారు.

అవిశ్వాస తీర్మానంపై చర్చకు ఎంపీలను పూర్తి స్థాయిలో సన్నద్ధం చేసేలా మొత్తం సమాచారం చేరవేయాలని సీఎం చంద్రబాబు అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. తలుపులు మూసి బిల్లు ఆమోదించి నాడు ఏపీకి అన్యాయం చేశారని ఆగ్రహించిన మోదీ ఈ నాలుగేళ్లలో చేసిన న్యాయమేంటో నిగ్గదీయాలని సీఎం దిశా నిర్దేశం చేశారు. చట్టంలో ఏం చేస్తామన్నారు? నాలుగేళ్లలో ఏంచేశారు? అన్నది లెక్కలతో సహా దేశం దృష్టికి తీసుకెళ్లాలని నిర్దేశించారు. అవిశ్వాస తీర్మానంపై శుక్రవారం లోక్‌సభలో చర్చ నేపథ్యంలో ఈ రోజు సీఎం చంద్రబాబు అధికారులు, ఎంపీలతో టెలీకాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఎప్పటికప్పుడు పరిణామాలపై తరువాయి 2లో..

## పార్లమెంటు సమావేశాలు ప్రారంభం



న్యూఢిల్లీ: పార్లమెంటు ఉభయసభలు రెండో రోజు ప్రారంభమయ్యాయి. సభ మొదలవగానే లోక్‌సభ స్పీకర్ సుమిత్రామహాజన్ ప్రశ్నోత్తరాలను చేపట్టారు. టీడీపీ ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి వివిధ పార్టీల ఎంపీలు మద్దతు తెలపడంతో స్పీకర్ ఆమోదించిన విషయం తెలిసిందే. అవిశ్వాస తీర్మానంపై నేడు (శుక్రవారం) లోక్‌సభలో చర్చించనున్నారు. మోదీ సర్కారు నాలుగేళ్ల పాలన తర్వాత తొలి అవిశ్వాస పరీక్షను ఎదుర్కొంటోంది.

### చిదంబరం, ఆయన కొడుకు

## మనీ లాండరింగ్‌లో దోషులు



న్యూఢిల్లీ: మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి పి చిదంబరం, ఆయన తనయుడు కార్తీలను ఎయిర్ సెల్ మాక్సిక్ మనీ లాండరింగ్ కేసులో నిందితులుగా చేర్చింది సీబీఐ. గురువారం పటియాలా హౌజ్ కోర్టులో ఈ కేసుకు సంబంధించి సప్లిమెంటరీ చార్జ్ షీట్‌ను సీబీఐ దాఖలు చేసింది. నెల రోజుల తరువాయి 2లో..

## భూబకాసురుల నుండి మిమ్ములను కాపాడుతా

### మా బతుకులు రోడ్డుకీడ్చారన్నా..!

### వైఎస్ జగన్ వద్ద తమ గోడు వెళ్లబోసుకుంటున్న బాధితులు



పిఠాపురం : కాయకష్టం చేసుకుని పైసాపైసా కూడగట్టుకుని పిల్లల చదువులు, పెళ్లిళ్ల కోసం భూములు కొనుగోలు చేసుకుంటే వాటిని బలవంతంగా లాక్కుని దిక్కున్న వారికి చెప్పుకోమంటున్నారంటు పలువురు బాధితులు వైఎస్ జగన్ వద్ద వాపోయారు. ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా కాకినాడ రూరల్ మండలం చీడిగ వచ్చిన వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన 216 జాతీయ రహదారి భూసేకరణ బాధితులు తమ గోడును వెల్లబుచ్చుకున్నారు. కాకినాడ రూరల్ మండలం నడకుదురు, తూరంగి గ్రామాలకు చెందిన బాధితులు మాట్లాడుతూ 216 జాతీయ రహదారి విస్తరణలో కత్తిపూడి నుంచి దిగమర్రు వరకు ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా భూసేకరణ ఏకపక్షంగా జరిగిందన్నారు. పెద్దల ఆస్తులు కాపాడడానికి పేదల భూముల మీదుగా పలు సార్లు ఎలైన్‌మెంటు మార్చి నిరుపేదలను రోడ్డుకీడ్చారని ఆవేదన వ్యక్తం చేశారు.

కాకినాడ రూరల్ మండలం నడకుదురు, తూరంగి గ్రామాల పరిధిలో తరువాయి 2లో..

## సైబర్ క్రైమ్‌పై దృష్టి సారిస్తా

- ఎటువంటి సవాళ్లనైనా స్వీకరిస్తా
- బాధ్యతలు స్వీకరించిన ద్వారకా తిరుమల రావు



విజయవాడ : నగర పోలీస్ కమీషర్‌గా ద్వారకా తిరుమల రావు గురువారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిటీలో ఎటువంటి సవాళ్లనైనా స్వీకరిస్తామని చెప్పారు. నగరంలో ప్రాధాన్య అంశాలపై దృష్టి పెడతామని, ఆర్థిక నేరాలు, సైబర్ క్రైమ్‌పై దృష్టి సారించినున్నట్లు తెలిపారు. ప్రజలను అప్రమత్తం చేసి అవగాహన కల్పిస్తామని, జనరల్ క్రైమ్‌ను కూడా అరికట్టడానికి కృషి చేస్తానని చెప్పారు. రాజధాని నగరంలో వీఐపీల తాకిడి పెరుగుతోందని, తద్వారా ట్రాఫిక్ తరువాయి 2లో..




## నేటి నుంచే లారీల బంద్

### దేశవ్యాప్తంగా నిలిచిపోనున్న లారీలు



విజయవాడ: డీజిల్ ధరల నియంత్రణ, టోల్ ట్యాక్సుల క్రమబద్ధీకరణ, వాహన బీమా ప్రీమియం తగ్గింపు వంటి డిమాండ్లతో దేశవ్యాప్తంగా లారీ యజమానులు నేటి నుంచి సమ్మెలోకి వెళ్తున్నారు. ఈ ప్రభావం తెలుగు రాష్ట్రాలపైనా పడనుంది. ఏపీ, తెలంగాణాలో కలిపి ఐదున్నర లక్షల మేర లారీలు గ్యారేజీలకే పరిమితం కానున్నాయి. అయితే పాలు, కూరగాయలు, మందులు తీసుకెళ్లే వాహనాలకు సమ్మె నుంచి మినహాయింపు ఇవ్వటం కొంత ఊరట ఇస్తోంది.

తమ డిమాండ్లపై నాలుగేళ్లుగా మొత్తుకుంటున్నా కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం పట్టించుకోకపోవటం వల్లే సమ్మెలోకి వెళ్తున్నట్లు లారీ యజమానులు స్పష్టం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలో వచ్చిన సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవటం, తమ సమస్యలు పట్టించుకోకపోవటంతో గతేడాది మార్చిలో లారీ యజమానులు సమ్మెలోకి వెళ్లారు. అయితే వారిని చర్చలకు ఆహ్వానించి సమస్యలు పరిష్కరిస్తామని తరువాయి 2లో..



# బర్మా కాంధిశీకుకు న్యాయం చేకూర్చాలి




విశాఖపట్నం: దశాబ్దాల కాలం గా నగరంలో నివసిస్తున్న బర్మా కాంధీశీకుళకు ప్రభుత్వం తక్షణ న్యాయం చేకూర్చాలని వైసీపీ విశాఖ నగర అధ్యక్షుడు మళ్ళ విజయ్‌ప్రసాద్ డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించాల ని కోరుతూ బర్మా కాంధీశీకు పునరావాస సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కప్పరాడ వైభవ వెంకటేశ్వరస్వామి అలయ కూడలిలో నిర్వహిస్తున్న దీక్షా శిబిరాన్ని గురువారం ఆయన సందర్శించి, మద్ధతు తెలిపారు. ఈ సందర్భంగా విజయ్‌ప్రసాద్ మాట్లాడుతూ బర్మా కాంధీశీకుకు గృహ వసతి లేక అనేక ఇబ్బందును ఎదుర్కొంటున్నారన్నారు. విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిధిలోని 38వ వార్డులో వారి కోసం ఆ నాడు నోటిఫికేషన్ ఇచ్చి 9.5 ఎకరాల భూమిని కేటాయించారన్నారు. అందులో సుమారు ఆరు ఎకరా 300 మందికి కేటాయించారన్నారు.

మిగతా మూడున్నర ఎకరాల్లో రెండు ఎకరాలు కబ్జాకు గురైందన్నారు. మిగిలిన ఒకటిన్నర ఎకరాల్లో టిడ్కో ద్వారా 160 మంది బర్మా కాంధీశీకులకు గృహవసతి కల్పించాని ఉత్తర్వళు జారీచేసిందన్నారు.

అయితే దానిని కూడా భూకబ్జాదాయి అడ్డుకుంటున్నారని, నకిలీ పత్రాతో ఆ భూమిని కూడా కబ్జాచేయాని చూస్తున్నారని ఆరోపించారు. వీరికి ప్రభుత్వంలో ఉన్న పెద్దలు సహాయ, సహకారాు అందజేస్తున్నారని ఆరోపించారు. గత ఆరు రోజుగా బర్మా కాంధీశీకుల నిరాహార దీక్ష చేస్తున్న సమాధానం చెప్పకుండా ఉన్నారంటే అధికారులు ఏమి లాచీ పడ్డారని ఆరోపించారు. వైసీపీ అధికారంలోకి రాగానే బర్మా కాంధీశీకులను ఆదుకుంటామని, వారి సమస్యన్ని పరిష్కరించే విధంగా జగన్ దృష్టికి తీసుకెళ్తామని విజయ్ ప్రసాద్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. బర్మా కాంధిశీకుల సమస్యు పరిష్కరించకపోతే వారితో కలిసి వైసీపీ పోరాటాన్ని ఉధృతం చేస్తుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బర్మా కాంధిశీకుల పునరావాస సంక్షేమ సంఘం అధ్యక్షుడు యం.నారాయణరావు, ప్రధాన కార్యదర్శి డి.సత్యనారాయణ, తదితయి పాల్గొన్నారు.

## శ్రీనగర్‌లో ఎమ్‌పిఎమ్ ట్రస్టు వైద్య శిభిరం



విశాఖపట్నం : రాష్ట్ర శాసన మండలి సభ్యుడు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఎమ్.పి.ఎమ్. ట్రస్టు ఇటీవల ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్టుతో కలసి గురువారం తేది: 19-07-2018 న స్థానిక గాజువాకలోని శ్రీనగర్ 61వ వార్డు కమ్యూనిటి హల్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడమే లక్ష్యంగా ఎమ్‌పిఎమ్ ట్రస్టు ఉచిత వైద్య శిబిరాల నిర్వహణపై దృష్టి నిలిపిందన్నారు. కలుషిత వాతావరణం కారణంగా కంటి సమస్యలతో పాటు వివిధ రకాల రోగాలతో సతమతమవుతున్న స్థానికులు ఈ వైద్య సేవలు పొందాలన్నారు.ఈ శిభిరంలో మూత్రపిండాల సమస్యలు, స్త్రీలసమస్యలు, క్షయ, మోకాళ్ళలో ఆరుగుదల, గుండె జబ్బులకు, పరీక్షలు జరిపారు. ఈ ఉచిత వైద్య శిభిరం ద్వారా స్థానికులలో ఆధికశాతం మంది కాలుష్య సమస్యలు, కంటి సమస్యలు, వినికిడి సమస్యలతో బాధ పడుతున్నట్లు వైద్యులు గుర్తించారు.

గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, పెద్ద ఎత్తున సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు. కాగా గురువారం 200 మందికి దంత పరీక్షలు, 150 మందికి కంటి వైద్య పరీక్షలు, 220 మంది స్త్రీ సంబంధిత పరీక్షలు, 200 మంది సాధారణ పరీక్షలు నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయుకులు బి.త్రిముర్తి, రఫీ, ట్రస్ట్ నిర్వాహకులు ఆళ్ళ శ్రీనివాసు, లేళ్ళ కోటేశ్వరావు, పి.వి.రామారెడ్డి, అత్తిలి శంకరావు తదితరులు పాల్గొన్నారు.

## సాహితీ మేరునగ శిఖరం మానాప్రగడ శేషశాయి

- 'కిన్నెర' రఘురామ్



విజయనగరం : సంస్కృత, ఆంధ్ర, ఆంగ్ల భాషల త్రివేణీ సంగమంగా నిలిచిన మానాప్రగడ శేషశాయి సాహితీ మేరునగ శిఖరమని హైదరాబాద్‌కు చెందిన కిన్నెర ఆర్ట్ థియేటర్స్ వ్యవస్థాపకులు మద్దాళి రఘురామ్ అన్నారు. గురువారం ఉదయం విజయనగరంలో పర్యటించిన నేపథ్యంలో శేషశాయిని ఘనంగా సత్కరించి మాట్లాడుతూ తెలుగు సాహిత్యాన్ని తారాపథంలో నిలబెట్టారని, అపరంజి తళుకుల్లాంటి ఆయన పలుకులు వింటే మన మనస్సు రసలోకంలో విహరిస్తుందని, పదప్రయోగ చాతుర్యంలోను, భావసౌకుమార్యంలోను, భావ ఔచిత్యంలోను శేషశాయిది అందె వేసిన చేయి అని 92 ఏళ్ల వయస్సులో కూడా పద్యమును ఎంతో అందంగా చెబుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్, వెయ్యి నవలల కొవ్వలి కుమారుడు లక్ష్మీ నారాయణ, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి కుళాయిల ఏర్పాటుకు రూ.10లక్షల వ్యయం

రావికమతం : దొండపూడి గ్రామంలో రూ.10లక్షలతో అదనపు తాగునీటి కుళాయిలు ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. గ్రామంలోని 2, 4, 5, 6, 7, 8 వార్డులలో కుళాయిలు సరిపోక తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ దృష్ట్యా పంచాయతీ నిధులు రూ.10లక్షల వ్యయంతో అదనంగా పైపులైన్లు వేసి మూడిళ్లకు ఒక కుళాయి చొప్పున ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ గ్రెడ్డి తాతబాబు తెలిపారు.

## పధకాలను లబ్ధిదారులకు అందించడంలో సాధికా మిత్రల పాత్ర కీలకం

### మెప్మా మిషన్ సంచాలకులు చిన తాతయ్యలు



విజయనగరం : ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు చేరవేయడంలో సాధికార మిత్రల పాత్ర కీలకమని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మిషన్ సంచాలకులు పి.చినతాతయ్యలు పేర్కొన్నారు. గురువారం డిఆర్డిఎ కార్యాలయ సమావేశ మందిరంలో రిసోర్స్ సాధికార మిత్రల శిక్షణా కార్యక్రమానికి హాజరైన ఎం.డి. మాట్లాడుతూ మెప్మా కార్యక్రమాల్లో ముఖ్యనది సామాజిక సమీకరణ, సంస్థల నిర్మాణం జరగాలని సూచించారు. పేదలతో కూడిన సంఘాల బలోపేతం ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలు పటిష్టంగా అమలవుతాయన్నారు. అందులో భాగంగా సాదికార మిత్రలలో కొంతమందిని రిసోర్స్ సాధికార మిత్రలుగా ఎంపిక చేసి వారికి ప్రభుత్వ పథకాలు గురించి అవగాహన శిక్షణ కల్పించి వారి ద్వారా సాధికార మిత్రలకు శిక్షణ ఇవ్వడానికి నిర్ణయించారు. ముఖ్యంగా ఆదరణ పథకంపై లబ్ధిదారులలో అవగాహన కొరవడిందని వారికి అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, బ్రాహ్మణా, కాపు కార్పొరేషన్లు ద్వారా అమలవుతున్న పధకాలను ప్రజల్లో విస్తృత ప్రచారం గావించి అర్హులందరూ లబ్ధి పొందేలా చూడాలని కోరారు. అర్హత ఉన్న ఏ ఒక్కరూ తప్పిపోకుండా ప్రతి ఒక్కరిని పథకంలో చేరే విధంగా సహకరించాలన్నారు. ఈ సందర్భంగా బిసి, ఎస్సీ, మైనారిటీ, బ్రాహ్మణ, కాపు కార్పొరేషన్, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ విభిన్న ప్రతిభావంతుల శాఖ ఎపి టిడ్కో, సెట్విజ్ తదితర శాఖల అధికారులు ఆయా సంస్థల ద్వారా అమలవుతున్న వివిధ పథకాల గురించి వివరించారు.

దరఖాస్తు చేయడం, ఎంపిక విధానం, రుణ మంజూరు, రాయితీ తదితర అంశాలపై రిసోర్స్ సాధికార మిత్రలకు అవగాహన కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పార్వతీపురం పురపాలక అధ్యక్షులు డి.శ్రీదేవి, మెప్మా పథక సంచాలకులు లక్ష్మునాయుడు, ఎస్సీ, బీసీ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు ఎం.రాజు, నాగమణి, విజయనగరం పురపాలక కమిషనర్ వేణుగోపాలరావు, విజయనగరం, బొబ్బిలి, పార్వతీపురం, సాలూరు, నెల్లిమర్ల పురపూఆలక సంఘాల నుండి 32 మంది రిసోర్స్ సాధికార మిత్రలు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
VIZAG ...ahead

'e' Procurement Tender Notice No.19/2018-19/ EE-III/DB/ Dt:18-07-2018

| | | Tender |
|---|---|---|
| 1. | Number of works | : 4 Nos |
| 2. | Value of Works (ECV) | : Rs.25,03,675/- |
| 3. | Down Loading Starting Date | : 18-07-2018 @ 05.00 PM |
| 4. | Down Loading End Date | : 02-08-2018 @ 03.00 PM |
| 5. | Last date of submission Bid | : 02-08-2018 @ 03.30 PM |
| 6. | Date of opening Tenders | : 02-08-2018 @ 04.00 PM |

Note: For any other details required in respect of above tender notice, please contact EE-III before applying for tender schedules and visit us:
@ www.apeprocurement.gov.in
EE-III

స్వచ్ఛ ఆంధ్ర | స్వచ్ఛ విశాఖ

స్వచ్ఛ విశాఖ మన లక్ష్యం – స్వచ్ఛ ఆంధ్ర మన గమ్యం

## జిల్లాస్థాయి వ్యాసరచన పోటీల విజేతలు వీరే

విజయనగరం : ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం ఆధ్వర్యంలో అయ్యంకి వెంకట రమణయ్య జీవితవిశేషాలపై మహారాజా ప్రభుత్వ సంస్కృత కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల ఫలితాలను సంఘం పట్టణశాఖ అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానాన్ని శారదా విద్యాపీఠ్‌కు చెందిన బి.సూర్యప్రకాశ్, ద్వితీయ స్థానాన్ని సంయుక్తంగా ది సన్ స్కూల్‌కు చెందిన ఎన్.రక్షిత, గొట్లాం గాయత్రి స్కూల్‌కు చెందిన మరడాన గాయత్రి, తృతీయ స్థానాన్ని సంయుక్తంగా గురజాడ స్కూల్‌కు చెందిన ఎన్.మానస, ఫోర్ట్ సిటీ స్కూల్‌కు చెందిన పి.జాహ్నవి కైవసం చేసుకున్నారు. కళాస్థాయిలో ప్రథమ స్థానాన్ని మహారాజా అటానమస్ కాలేజీకి చెందిన జి.అనిల్, ద్వితీయ స్థానాన్ని సంయుక్తంగా ఆదిత్యా డిగ్రీ కాలేజీకి చెందిన సి.హెచ్.ఎస్.ఎస్.శ్రావణ్య, మహారాజా అటానమస్ కాలేజీకి చెందిన బంకీ చరణ్ పాటీ, తృతీయ స్థానాన్ని మహారాజా సంస్కృత కళాశాలకు చెందిన కె.గౌరి కైవసం చేసుకున్నారు.

మొదటి పేజీ తరువాయి

## ప్రధాని నరేంద్ర మోదీ ఏపీకి చేసిన న్యాయమేంటో నిగ్గదీయాలు

ఎంపీలతో చర్చించిన ఆయన ఎంపీలకు అవసరమైన పూర్తి సమాచారం సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. దిల్లీ - ముంబయి పారిశ్రామిక కారిడార్‌కు ఎంత ఇచ్చారు? అదే సమయంలో విశాఖ - చెన్నై పారిశ్రామిక కారిడార్‌కు ఎంత ఇచ్చారో అన్నది యావత్ దేశానికి తెలిసేలా చూడాలన్నారు. దేశానికి వచ్చిన జైకా నిధులు ఒక్క రాష్ట్రానికేనా? స్వల్ప వడ్డీ ప్రయోజనం కూడా ఒక్కరాష్ట్రానికేనా? బుల్లెట్ రైలుకే జైకా నిధులు ఇవ్వడం ఏమిటి? కేంద్రం రాబడులకు రాష్ట్రం నష్టపోవాలా? ఇప్పటికే 16వేల కోట్ల లోటులో ఉన్న రాష్ట్రాన్ని మరింత నష్టాల్లోకి నెట్టడం ఏమనాలి? అసలే నష్టాల్లో ఉన్న రాష్ట్రాన్ని మరిన్ని నష్టాల్లోకి నెట్టడం ధర్మమేనా? అనే అంశాలను పార్లమెంట్ వేదికగా నిలదీయాలని ఎంపీలకు సూచించారు. రాజమహేంద్రవరం విమానాశ్రయానికి రూ.250 కోట్ల విలువైన భూమి, విజయవాడ విమానాశ్రయానికి రూ.1000 కోట్ల విలువచేసే భూమిని ఇచ్చినట్టు సీఎం గుర్తుచేశారు. నాలుగేళ్లయినా అమరావతికి అంతర్జాతీయ విమాన సర్వీసులు నడవని అంశాన్నీ ప్రస్తావించాలన్నారు. ఎయిర్ ఇండియా కనెక్టివిటీ ఇవ్వడానికి కూడా మీన మేషాలు లెక్కించడాన్ని చంద్రబాబు తప్పుబట్టారు.

### చిదంబరం, ఆయన కొడుకు మనీ లాండరింగ్‌లో దోషులు

కిందటే కేసుకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చార్జిషీటు దాఖలు చేసిన విషయం తెలిసిందే. చిదంబరం అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు సీబీఐ చార్జ్‌షీట్‌లో ఆరోపించింది. నిబంధనలను మార్చి ఎయిర్‌సెల్‌లో గ్లోబల్ కమ్యూనికేషన్ హోల్డింగ్ సర్వీసెస్ లిమిటెడ్ పెట్టుబడులు పెట్టేలా ఫారిన్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు(ఎఫ్ఐపీబీ) క్లియరెన్స్ ఇచ్చారని సీబీఐ స్పష్టంచేసింది.

ఈ కుంభకోణంలో చిదంబరాన్ని నేరుగా నిందితుడిగా పేర్కొనడం ఇదే తొలిసారి. గతంలో ఈడీ దాఖలు చేసిన చార్జిషీటులో చిదంబరం పేరును పలుసార్లు ప్రస్తావించినా.. ఎక్కడా ఆయనను నిందితుడిగా పేర్కొనలేదు. చిదంబరం, కార్తీతోపాటు 9 మంది ప్రభుత్వ, ఎయిర్‌సెల్ మాక్సిస్ అధికారుల పేర్లను కూడా నిందితుల జాబితాలో చేర్చింది. ఈ నెల 31న ఈ చార్జిషీటును కోర్టు పరిగణనలోకి తీసుకోనుంది. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకున్న చిదంబరాన్ని ఆగస్ట్ 7 వరకు అరెస్ట్ చేయొద్దని కోర్టు ఇప్పటికే స్పష్టంచేసింది.

### సైబర్ క్రైమ్‌పై దృష్టి సారిస్తా

సమస్య ఎక్కువగా ఉందని అన్నారు. మహిళలు, పిల్లల రక్షణకు ప్రత్యేక చర్యలు చేపడతామని చెప్పారు. మహిళా మిత్రలను మరింత మలోపేతం చేస్తామని, నగర ప్రజల్లో భద్రతా భావం పెంచుతామని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పిన ఆయన ప్రజలనుంచి సలహాలు తీసుకుంటామని అన్నారు.

బాధ్యతలను స్వీకరించడానికి ముందు కమీషనర్ ద్వారకా తిరుమల రావు ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయ సిబ్బంది ఆయనకు సాదర స్వాగతం పలికారు. ఆ తరువాత మల్లికార్జున స్వామిని దర్శించుకొని ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ.. బాధ్యతలు చేపట్టే ముందు అమ్మవారి ఆశీర్వాదం కోసం వచ్చానని అన్నారు. నగరంలో ప్రజలు అందరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. విధి నిర్వహణలో సమర్ధవంతంగా పని చేసే శక్తి ఇవ్వాలని అమ్మవారిని వేడుకున్నట్లు చెప్పారు.

### భూబకాసురుల నుండి మిమ్ములను కాపాడుతా

రోడ్డు కోసం తీసుకున్న భూముల్లో ఎక్కువ శాతం నిరుపేదలు కొనుక్కున్నవేనని వారు తెలిపారు. ఈ ప్రాంతంలో ఎకరం రూ.కోట్ల వరకు ఉండగా కేవలం రూ.18 లక్షలు మాత్రమే విలువ కడుతున్నారన్నారు. ఇక్కడ గజం రూ.20 వేలకు పైగా ఉందని వారు వాపోయారు. భూములు తీసుకునే ముందు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఇళ్లల్లో ఉండగానే పోలీసుల సహాయంతో బలవంతంగా బయటకు లాగిపారేసి ప్రొక్లయిన్లతో ఇళ్లను పడగొట్టి భూములు స్వాధీనం చేసుకున్నారని ఆ విషయంపై ఆందోళనకు దిగితే అధికార పార్టీ నేతలు తమను తప్పుదోవ పట్టించి ఆందోళనను విరమింపజేశారని వాపోయారు. ఉన్న ఆస్తి పోవడంతో పిల్లల పెళ్లిళ్లు చదువులు ఆగిపోయి ఆత్మహత్యలు చేసుకునే దుస్తితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము కోల్పోయిన భూములకు మార్కెట్ రేటు ప్రకారం పరిహారం సక్రమంగా అందేవిధంగా చూసి తమను కాపాడాలని బాధితులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వద్ద కన్నీటిపర్యంతమయ్యారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్పట్లో హామీ ఇవ్వటంతో వారం రోజుల అనంతరం సమ్మె విరమించారు. ఇది జరిగి ఏడాది గడిచినా పరిస్థితిలో మార్పు రాకపోవటం... పైగా రవాణా రంగాన్ని మరింత ఇబ్బంది పెట్టేలా కేంద్రం వ్యవహరిస్తుండటంతో మరోసారి సమ్మెబాట పట్టినట్లు వారు చెబుతున్నారు.

## ప్రజా సంక్షేమానికి వెన్నంటి ఉండే టిడీపీ

-ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు



రావులపాలెం: ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లి సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరిం చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ్రామ దర్శిని, గ్రామ వికాసం అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు అన్నారు. బుధవారం మండల పరిధి రావులపాడు గ్రామంలో సర్పంచ్ నెక్కంటి వెంకన్న అధ్యక్షతన నియోజక వర్గ ఇన్‌చార్జ్ బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో జరిగిన గ్రామ దర్శిని, గ్రామ వికాసం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజక వర్గ గ్రామ దర్శిని పరిశీలకుడు ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు హాజరయ్యారు. ముందుగా తెలుగుదేశం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి గ్రామదర్శిని కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో అన్ని వీదుల్లో పర్యటించి ప్రతీ ఇంటా సమస్యలను తెలుసుకుని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తక్షణం పరిష్కరించాలని నియోజక వర్గ స్థాయి నాయకులను కోరారు. అలాగే ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ నియోజక వర్గ వ్యాప్తంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత ఒక్క తెలుగు దేశం పార్టీకు దక్కుతుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, వివిధ కార్పొరేషన్లు ద్వారా కాపు, బ్రాహ్మణ, ఎస్సీ, ఎస్టీ, బి.సి వర్గాల వారికి ఋణ సదుపాయాన్ని అధిక శాతం కల్పించి ప్రజా మన్ననలు చూరగొన్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుత్తుల పట్టాభి రామారావు, గ్రామ ఉపసర్పంచ్ సత్యనారాయణ, ఆత్మ కమిటీ చైర్మన్ జక్కంపూడి వెంకట స్వామి, ఎం.పి.టి.సి కుడుపూడి శ్రీనివాస్, మైగాపుల గురవయ్య నాయుడు, సర్పంచ్ పోతుమూడి విజయలక్ష్మి, పమ్మి శ్రీను, పెత్సేటి చిన్నారావు, కొవ్వూరి జగన్నాధరెడ్డి, గాడి క్రిష్టాఫర్, కాకుమళ్ళ తాతారావు, మాసాబత్తుల ఆనందరావు, అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్యదేవుని హుండీ ఆదాయం రూ.48 లక్షల 84 వేలు

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి హుండీల లెక్కింపు గురువారం ఉదయం లెక్కించగా సత్యదేవుని హుండీల ఆదాయం 15 రోజులకు రూ.48,84,648/-లు, బంగారం 58 గ్రాములు, వెండి 465 గ్రాములు లభ్యం.హుండీల ఆదాయం ప్రతీ నెలకు ఒక్కసారి లెక్కించగా ఇకనుండి 15 రోజులకు ఒకసారి లెక్కించాలని నిర్ణయించారు.ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో ఈవో ఎమ్.జితేంద్ర,దేవస్థానం పాలకమండలి సభ్యులు,దేవస్థానం అధికారులు, సిబ్బంది,అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకింగ్ రంగం ప్రజల ఆదరణ చూరగొనాలి

### వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు



ఆంధ్రాయూనివర్సిటీః బ్యాంకింగ్ రంగం ప్రజల ఆదరణ చూరగొనాలని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. బ్యాంకుల జాతీయాకరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఉదయం ఏయూ కామర్స్ మేనేజ్ మెంట్ విభాగంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకులు వ్యాపార ధోరణిని విడనాడాల్సి ఉందన్నారు. సామాన్యుడికి సైతం సమర్ధ సేవలు అందించడం అవసరమన్నారు. నేడు బ్యాకింగ్‌వ్యవస్థపై ప్రజలకు అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయని, వీటికి పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందన్నారు.

ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామ మోహన రావు మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగం అనేక కీలక దశలను దాటింద న్నారు. సాంకేతికీకరణపై ప్రజల్లో అనేక అనుమానాలు తలెత్తాయన్నారు. ప్రజల అభిమానాన్ని, ఆదరణ చూరగొనడం ఎంతో అవసరమన్నారు. బ్యాకింగ్ సందిగ్ధతతో మ్యూచువల్ ఫండ్స్ రంగం పెరిగిందన్నారు. బ్యాంకింగ్ రంగం బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు.

ఆంధ్రాబ్యాంక్ డిజిఎం ఇ.కోటి రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక మాధ్యాన్ని సమర్ధంగా అధిగమించడానికి భారతీయ బ్యాంకింగ్ రంగం అవలంభిస్తున్న విధానాలే కారణమన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రైవేటు బ్యాంకులు ఆగమనం జరుగుతోందన్నారు. ప్రైవేటు వ్యక్తుల ప్రాబల్యం పెరగకుండా జాతీయాకరణ ఉపకరించిందన్నారు. బ్యాకింగ్ రంగం పటిష్టతకు ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

బ్యాంక్ ఆఫ్ ఇండియా డిజిఎం బి.కుమార్ మాట్లాడుతూ బ్యాకింగ్ రంగం, ఆర్థిక వ్యవస్థ సమాంతరంగా సాగాల్సిన అవసరం ఉందన్నారు. జాతీయాకరణ లక్ష్యం చేకూరిందన్నారు. వినియోగదారుల ఆకాంక్షలు చేరుకునే ప్రయత్నం జరపాలన్నారు.

ఆచార్య పి.హృషీకేశవ రావు సదస్సు ఉద్దేశాన్ని వివరించారు. విభాగాధిపతి ఆచార్య జి.సత్యనారాయణ సదస్సు ప్రాముఖ్యతను వివరించారు.

కార్యక్రమంలో విభాగ ఆచార్యులు, విద్యార్థులు, పరిశోధకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం బ్యాకింగ్ నిపుణులు 'భారతీయ బ్యాంకింగ్ రంగం-సవాళ్లు, వ్యూహాలు' అంశంపై ప్రసంగించారు.

# గుర్తింపు కార్డులిప్పించండి




విశాఖపట్నంః విశాఖ జిల్లాలో ప్రతి గ్రామంలో డప్పు కళాకారులు పదుల సంఖ్యలో వున్నారు. ప్రభుత్వ పథకాలు జయప్రదం చేయడానికి వీరు ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. డప్పు కళాకారులకు ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయ, సహాకారాలు అందటం లేదు. గుర్తింపు కార్డులు, కళాకారులకు పరికరాలు, ఇళ్ళ స్థలాలు లేక అనేక అగచాట్లకు గురౌతున్నారు. ఆర్.టి.సి, రైల్వే ఛార్జీలలో రాయితీ ఇవ్వడం లేదు. గతంలో కళా కారుల గుర్తింపు కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నా పూర్తిస్థాయిలో ఎవ్వరికి ఇవ్వలేదు.

రాష్ట్ర ప్రభుత్వం డప్పు కళాకారులకు జి.ఓ నెం Lr.Rc.No.+1/933-1/2018 ప్రకారం 50 సంవత్సరాలు దాటిన ప్రతి కళాకారుడికి రు.1500/-లు పెన్షన్ ఇస్తామని ప్రకటించింది. కాని గుర్తింపు కార్డులు లేక పోవడం వలన పెన్షన్‌కు అనర్హులౌతున్నారు. కావున డప్పు కళాకారులకు, ఇతర కళాకారులకు గుర్తింపు కార్డులు ఇచ్చి ప్రభుత్వ పథకాలలో ప్రాధాన్యత ఇవ్వవలసిందిగా కోరుతున్నాం.

డప్పు కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి. ఇతర కళాకారుల మారిదిగా డప్పు కళాకారులకు రు.2వేలు పెన్షన్ ఇవ్వాలి, ప్రభుత్వ పథకాలలో అవకాశాలు కల్పించాలి. ప్రతి కళాకారుడికి డప్పు, డ్రెస్సు, గజ్జెలు ఇవ్వాలి. డప్పు పండగలు నిర్వహించి కళాకారులకు ఇళ్ళు, ఎకరాల భూమి ఇవ్వాలి. ఆర్.టి.సి, రైల్వే చార్జీలలో రాయితీలు ఇవ్వాలి అని డప్పు కళాకారుల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది.

# కార్మిక పోరాట ఫలితమే డి.సి.ఐ ప్రైవేటీకరణ నిలుపుదల

### విజయోత్సవ ర్యాలీలో అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు హర్షం

విశాఖపట్నంః విశాఖలో డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డిసిఐ)ని ప్రైవేటీకరణ చేయబోమని కేంద్ర మంత్రి నితిన్ గడ్కర్ ప్రకటన కార్మిక పోరాట ఫలితమేనని అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేసారు. డిసిఐ ప్రైవేటీకరణ కాకుండా నిలుపుదల చేసిన కారణంగా నేడు సిఐటియు, ఎఐటియుసి, ఐఎన్‌టియుసి తదితర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో డాబాగార్డెన్ అంబేద్కర్ విగ్రహం నుండి ఎల్‌ఐసి మీదుగా ఆర్టీసి కాంప్లెక్స్ గురజాడ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం సిఐటియు నగర అధ్యక్షులు ఆర్కేఎస్వీ కుమార్ అద్యక్షతన జరిగిన సభలో సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం నూటికి నూరు శాతం డిసిఐ ప్రైవేటీకరించాలని చూసింది. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సిఐటియు ఆధ్వర్యంలో డిసిఐ ఉద్యోగులు పెద్దఎత్తున పోరాటం చేశారు.

ఆ పోరాటానికి నగరంలో ఉన్న సంఘటిత, అసంఘటితరంగ కార్మికులతో పాటు ప్రజానీకమంతా పాల్గొని తమ మద్దతు తెలియజేయడమే కాకుండా ప్రత్యక్షంగా ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. ప్రభుత్వరంగ పరిశ్రమల వల్లే విశాఖనగరం అభివృద్ధి కావడంతో ప్రజలు ప్రజా బ్యాలెట్‌లో పాల్గొని ప్రైవేటీకరణను వ్యతిరేకించారని గుర్తుచేశారు. డిసిఐ కార్మికులకు అండగా నిలిచిన కార్మికవర్గానికి, ప్రజానీకానికి అఖిలపక్ష కార్మికసంఘాల తరుపున అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో మిగిలిన ప్రభుత్వరంగ పరిశ్రమలను ప్రైవేటీపరం కాకుండా ఐక్య ఉద్యమాల ద్వారా అడ్డుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే స్టీల్‌ప్లాంట్‌కు సొంతగనులు, ఇతర పరిశ్రమలకు ఆర్డర్లను రప్పించేందుకు ఇదే స్ఫూర్తితో ఉద్యమాలు కొనసాగిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వరరావు, ఎఐటియుసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.సి.హెచ్.మసేన్, పడాల రమణ, సిఐటియు నగర సీనియర్ నాయకులు వి.యస్.పద్మనాభరాజు, ఎం.సుబ్బారావు, డిసిఐ నాయకులు నర్సింగరావు, పబ్లిక్ సెక్టార్ కో-ఆర్డినేట్ కమిటీ నాయకులు ఎస్.జ్యోతీశ్వరరావు, ఆర్టీసి ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు ఎ.సీత, బిఎస్‌ఎన్‌ఎల్ నాయకులు రాజు, ఎల్‌ఐసి నాయకులు రమణాచలం, స్టీల్‌ప్లాంట్ సిఐటియు నాయకులు టివికె రాజు, బిహెచ్‌పివి నాయకులు జిటిపి ప్రకాష్ తదితరులు, ముఠా, తోపుడుబళ్లు, ఆటో తదితర కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పరిసర ప్రాంతాలలో నిల్వ ఉన్న నీటిని తొలగించుకోవాలి



అచ్యుతాపురం: ఇంటిలో, పరిసర ప్రాంతాలలో నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని, లేనిపక్షంలో దోమలు వృద్ధి చెంది ప్రమాదకరమైన వ్యాధులు వస్తాయని జోనల్ మలేరియా అధికారిణి డాక్టర్ ఎడివి.లక్ష్మి అన్నారు. గురువారం స్థానిక పిహెచ్‌సి పరిధిలో గల చోడిపల్లి గ్రామంలో ఆమె తన సిబ్బందితో ఆకస్మికంగా తనిఖీ చేశారు. చోడిపల్లిలో ఉన్న జ్వరాలపై ఆరా తీశారు. ఆ గ్రామంలో ఇటీవల మరణించిన వడిశల అప్పారావు ఇంటిని సందర్శించి ఇంటిలోపల, పరిసర ప్రాంతాలను పరిశీలించారు.

ఆ ఇంటిలో గల ఫ్రిజ్ కింద నీటిలో దోమ పిల్లలు లార్వా దశలో ఉండటం గమనించి సిబ్బంది, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు ఇంటింటికి తిరిగి నీటి నిలువలు లేకుండా చూడాలని ఆదేశించారు. అలాగే నీటి నిలువల వలన దోమలు పెరిగి వాటి వలన వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆమెతో పాటు స్థానిక పిహెచ్‌సి వైద్యాధికా ఆఫీసర్ణి ఎ.కనకమహాలక్ష్మి, హెల్త్ ఎక్స్‌టెన్సన్ ఆఫీసర్ కె.కృష్ణాజీ, పిహెచ్‌ఎన్ గ్రేస్ మాడ్గర్, లండా అప్పలకొండ, ఆర్.సుశీల తదితరులు పాల్గొన్నారు.

### బి.సి. విద్యార్ధుల స్కాలర్‌షిప్, ఫీజు రీఎంబర్స్‌మెంట్

# సకాలంలో అందించాలి

ఆంధ్రాయూనివర్శిటీ : ఏయూలో ఉన్నటువంటి బి.సి. విద్యార్ధుల స్కాలర్‌షిప్, ఫీజు రీఎంబర్స్‌మెంట్ తదితర సమస్యలపై చర్చించడానికి ఆంధ్రాయూనివర్శిటీ బి.సి. విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కాంతారావు నాయ కత్వంలో జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులు వై.యస్. ఆర్.సి.పి. బి.సి. సెల్ అధ్యక్షులు, ఎమ్మెల్యే జంగా క్రిష్ణమూర్తి ముఖ్య అతిథులుగా రావడం జరిగింది. అనంతరం వై.యస్.ఆర్.సి.పి. బి.సి.సెల్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జంగా క్రిష్ణమూర్తి మాట్లాడుతూ ఆంధ్రాయూనివర్శిటీలో బి.సి. విద్యార్ధుల స్కాలర్‌షిప్ రూ॥1400/-లు మాత్రమే వస్తున్నదని, మెస్ బిల్లులు రూ॥2500/-లు వస్తున్నదని కావున స్కాలర్‌షిప్‌లని రూ॥2500/-లు పెంచాలని డిమాండ్ చేశారు.

మహానుభావుడు వై.యస్.ఆర్. రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రీఎంబర్స్‌మెంట్ పథకాన్ని ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని, 2017-18 విద్యాసం వత్సరానికి సంబంధించి ఫీజు రీఎంబర్స్‌మెంట్ ఇప్పటికి ఇవ్వలేకపోవడం మూలంగా డిగ్రీ, బి.టెక్ పూర్తిచేసిన ప్రస్తుతం జరుగుతున్న ఎం.బి.ఏ, ఎం.సి.ఏ., ఎం.టెక్ కోర్సులకు ప్రవేశం పొందలేకపోతున్నారని తక్షణమే ఫీజు రీఎంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని అన్నారు.

# ఆటో డ్రైవర్స్, ఓనర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### - పారిశ్రామికప్రాంతంలో ఆటోడ్రైవర్స్ , ఓనర్స్ ధర్నా



గాజువాక: పారిశ్రామికప్రాంతంలోని ఆటో డ్రైవర్స్,ఓనర్స్ అధికారులను నుంచి ఏదుర్కోంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని పారిశ్రామికప్రాంత ఆటోడ్రైవర్స్,ఓనర్స్ ధర్నా, నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. గురువారం చేపట్టిన ఈ కార్యక్రమంలో సింథియా, మల్కాపురం, శ్రీహరిపురం, గాజువాక, కూర్మన్నపాలెం, స్టీల్‌ప్లాంట్, పెదగంట్యాడ తదితర ప్రాంతాలకు చెందిన పలు ఆటోసంఘాల నుంచి ఆటో డ్రైవర్స్, ఓనర్స్ పాల్గొని ప్లకార్డులతో సమస్యలను పరిష్కరించాలంటూ నినాదాలు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే ఆర్థికంగా అనేక సమస్యలను ఎదుర్కోంటు ఇబ్బందులపడుతున్నామని, కనీసం కుటుంబాన్ని పోషించుకునే అవకాశం కూడా లేదని వాపోయారు. ఆర్థికంగా సమస్యలను ఎదురోంటున్న మాకు అధికారులు, పోలీసులు తీరుతో మరింత సమస్యలబారిన పడుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేసారు. పలు సమస్యలను పరిష్కరించాలంటూ ధర్నా చేపట్టినట్లు తెలిపారు. రావాణాశాఖ అధికారులు రాస్తున్న అక్రమకేసులను వెంటనే నిలిపి వేయాలన్నారు. డేంజర్‌డ్రైవింగ్, పార్కింగ్‌పేరుతో పోలీసులు అమ్రంగా రూ. 1035 వసూలు చేస్తున్నారని, వీటిని వెంటనే నిలిపివేయాలని, అక్రమంగా రాస్తున్న కేసులను నిలిపివేయాలని డిమాండ్ చేసారు. ఇ-ఛలానా విధానానికి స్వస్తి చెప్పాలని డిమాండ్ చేసారు. ఇంతవరకు సీజ్ చేసిన ఆటోలను నామమాత్రపు రుసుము కట్టించుకొని వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ దీనిపై ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించాలని లేని యెడల పోరాటాన్ని మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో పారిశ్రామిక ప్రాంతంలో వివిధ ఆటో సంఘాల నాయకులు, ఓనర్స్, డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలే జీవకోటికి ప్రాణాధారం



ఆంధ్రాయూనివర్సిటీః మొక్కలే జీవకోటికి ప్రాణాధారం అని ఆంధ్రాయూనివర్సిటీ ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎన్. మూర్తి తెలిపారు. వర్సిటీలోని ఆసుపత్రి ఆవరణలో గురువారం ఉదయం డాక్టర్ మూర్తి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఆంధ్రా యూనివర్సిటీ ఇప్పటికే పచ్చ దనంతో నిండుకుని ఉందన్నారు. నగరానికి కావాల్సిన ఆక్సిజన్‌ను అందించడంలో ఎయు కీలక భూమిక పోషిస్తుందన్నారు. వర్సిటీలో అధునాతన సదుపాయాలతో నిర్మించిన ఆసుపత్రిని త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. వర్సిటీ ఉపకులపతి ఆచార్య జి.నాగేశ్వరరావు, రెక్టార్ ఆచార్య గాయత్రీదేవి, రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్‌లు ఆసుపత్రి అభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషిస్తున్నట్టు పేర్కొన్నారు. వర్సిటీలోని ఆచార్యులు, ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులకు మెరు గైన వైద్యసదుపాయాలు కల్పించేందుకు మరింత కృషి చేస్తున్నట్టు చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుంది



గాజువాక: జనసేనపార్టీ ప్రజసమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని ఉత్తరాంధ్ర జనసేనపార్టీ ఇంచార్జ్ టి.శివశంకర్ పేర్కొన్నారు. గురువారం గాజువాకలోని ఒక హెూటల్‌లో జరిగిన వీరమహిళ ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఏ ప్రాంతంనకు వెళ్ళిన ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారని అన్నారు. ప్రజాసమస్యల జనసేనపార్టీతోనే నెరవేరతాయని అన్నారు. అలాగే మహిళలకు అన్ని విభాగాలలో ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. జనసేనపార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జనసేనపార్టీ నాయకులు చింతలపూడి వెంకట్రామయ్య, కొనతాతారావు, తిప్పలరమణారెడ్డి, గడసాలఅప్పారావు, శివప్రసాద్, భాస్కరాజు, మూర్తి, సుజాతా, వెంకట్, భారతి, సుధ, కళావతి శీరీష తదితరులు పాల్గొన్నారు.

# 34 శాఖల సేవలు ఒకే వేదికపైకి తీసుకొచ్చాం

అమరావతి: ఈ-ప్రగతి పథంలో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలను ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ విజయ వాడలో వివరించారు. ప్రజలకు మేలైన పరిపాలన అందించేందుకు 34 శాఖల సేవలు ఒకే వేదిక పైకి తీసుకొచ్చామని తెలిపారు. ఈ- ప్రగతి ప్రజల సేవలకు ముందు వరుసలో ఉండే ఒక కార్యక్రమమని.. కనిపించే ప్రభుత్వ సేవలు, కనిపించని ప్రభుత్వం విధానంలో మెరుగైన పౌర సేవలు అందించగలుగుతామని స్పష్టం చేశారు. ఈ- ప్రగతి పథంలో ఆధార్ సంఖ్య వినియోగం అత్యంత ప్రామాణికంగా నిలవనుందని తెలిపారు. కేవలం ప్రభుత్వ పౌర సేవలతో కాకుండా ఇతర సేవలకు కూడా దీన్ని వేదికగా రూపకల్పన చేశామన్నారు. యువతకు మెరుగైన అవకాశాలు అందించి పారిశ్రామిక వేత్తలుగా రూపుదిద్దేలా తీర్చిదిద్దుతామన్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

**అద్దెకు వాహనములు**

ప్రకటన నెం.: WDS/29/LMV-Hiring/2018-21

**పని పేరు:** సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజనీరు (డీజిల్), డీజిల్ లోకోషెడ్, విశాఖపట్నం వారి వాడకం కొరకు ఒక నెంబరు రోడ్డు వాహనం, అనగా టాటా సుమో/టవేరా/స్కార్పియో లేదా తత్ సమానమైనది మూడు సంవత్సరాల కాలంనకు అద్దెకు సరఫరా చేయుట.

**పని విలువ సుమారు:** ₹ 10,71,687.00, బయానా: ₹ 21,440.00, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 2,360/-, పని పూర్తి చేయు కాలం: 36 నెలలు (03 సంవత్సరాలు).

**టెండరు ముగింపు తేదీ మరియు సమయం:** 20.08.2018న 1500 గంటలు.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 10 (పది) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.

PR-247/J/18-19 సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజనీరు (డీజిల్), విశాఖపట్నం



**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

**కాంట్రాక్టు పద్ధతిపైన గ్రూపు "సి" నందు స్టాఫ్ నర్సు నియామకము కొరకు వాక్-ఇన్-ఇంటర్వ్యూ**

ఉద్యోగ ప్రకటన నెం. 2/2018/Med./WAT/Para Med/SN

**1. ప్రకటన:** ఈ దిగువ తెలిపిన పోస్టుల కొరకు భారతదేశ పౌరులు నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ క్రింది అర్హత అనుభవం మరియు ఇతర నియమ, నిబంధనలు భర్తీ చేయగల అర్హులైన అభ్యర్థులు నిర్ణీత నమూనాలో దరఖాస్తుతోపాటు అన్ని సంబంధిత సర్టిఫికేట్స్ / యోగ్యతలు ఒరిజినల్స్ మరియు ప్రతీది ధృవీకరించిన కాపీలతో బోర్డు సమక్షంనకు ఇంటర్వ్యూకు హాజరుకావలెను.

**2. ఉద్యోగం & అర్హత:**

| క్యాటగిరి/ హోదా | పోస్టులు సంఖ్య | విద్య / వృత్తి / సాంకేతిక అర్హత |
|---|---|---|
| స్టాఫ్ నర్సు | 05 (బ్రేకప్- 03 (UR) 01 (OBC) 01 (ST) | ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ వారిచే గుర్తింపు పొందిన స్కూల్ ఆఫ్ నర్సింగ్ లేదా ఇతర సంస్థ నుండి జనరల్ నర్సింగ్ నందు 03 సంవత్సరాల కోర్సు మరియు మిడ్-వైఫ్ నందు 06 నెలల కోర్సు ఉత్తీర్ణత పొందిన రిజిస్టర్డు నర్సింగ్ & మిడ్-వైఫ్‌గా సర్టిఫికేట్ లేదా గుర్తింపు పొందిన సంస్థ నుండి బి.ఎస్‌సి (నర్సింగ్) |

**వయసు:** 20-38 సంవత్సరాలు. నోటిఫికేషన్ తేదీ నాటికి వయసు లెక్కించబడును. అధిక వయో పరిమితి OBC అభ్యర్థులకు 03 సంవత్సరాలు, SC మరియు ST కమ్యూనిటీకి చెందిన అభ్యర్థులకు 05 సంవత్సరాలు సడలింపు ఉంటుంది.

**దృష్టి ప్రమాణం:** C-I (Cee-one)

**3. వేతనము:** పూర్తి కాలపు ఒప్పంద పారామెడికల్ స్టాఫ్ కొరకు నెలవారీ వేతనము: ₹ 44,900.00 (నలభై నాలుగు వేల తొమ్మిది వందల రుపాయలు మాత్రం).

**4. కాంట్రాక్టు కాలం:** నియామకం తేదీ నుండి ఒక సంవత్సరం లేదా 30.06.2019 వరకు లేదా రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (RRB) అభ్యర్థులచే ఖాళీ పోస్టులు భర్తీ చేయబడు వరకు ఏది ముందు అయితే అంతవరకు నియామక కాలం ఉంటుంది.

**5. ఇంటర్వ్యూ ప్రదేశం:** చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ వారి కార్యాలయం, డివిజనల్ రైల్వే హాస్పిటల్, ఈస్ట్ కోస్ట్ రైల్వే, విశాఖపట్నం-530004.

**6. ఇంటర్వ్యూ తేదీ:** 03.08.2018న 10.00 గంటలకు.

ఇతర నియమ నిబంధనలు & దరఖాస్తు నమూనా కొరకు దయచేసి చూడండి వెబ్‌సైట్: www.eastcoastrail.indianrailways.gov.in

PR-241/J/18-19 సీనియర్ డివిజనల్ పర్సనల్ ఆఫీసర్, వాల్తేరు

# విజయభాను

## సంపాదకీయం

### మూకదాడులు అరికట్టాలి

దేశవ్యాప్తంగా భయానకంగా సాగుతున్న మూకదాడులను అరికట్టడం ప్రభుత్వ బాధ్యత అని గుర్తు చేస్తూ సుప్రీం కోర్టు స్పష్టమైన తీర్పు ఇవ్వడం హర్షణీయం. చట్టబద్ధ పాలన సాగే ప్రజాస్వామ్య వ్యవస్థలో, లౌకిక విలువలను, సామాజిక బహుళత్వాన్ని పరిరక్షించడానికి చట్టబద్ధ యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయాలని, ఇది రాజ్య బాధ్యత అని స్పష్టం చేసింది. ఇంతటితో సరిపెట్టకుండా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మూకదాడులను అరికట్టడానికి, శిక్షించడానికి తీసుకోవలసిన నిర్దిష్ట చర్యలను కూడా న్యాయస్థానం స్పష్టంగా సూచించడం గమనార్హం. ఇందుకు అనుగుణంగా ఏయే చర్యలు తీసుకున్నారో, నాలుగు వారాలలోగా చెప్పాలని కూడా కేంద్రం రాష్ట్రాలను ఆదేశించింది. మొదట ఆధిపత్య భావజాలంతో కూడిన మూకదాడులు బలహీనవర్గాలపై సాగాయి. క్రమంగా దేశవ్యాప్తంగా అరాచకం ప్రబలినట్టుగా, అనుమానాలు వస్తే మూకదాడులు సాగించడం సాధారణంగా మారిపోయింది. మూకదాడులకు పాల్పడిన వారిని శిక్షించడానికి పార్లమెంట్ ప్రత్యేక చట్టం చేయాలని ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రాతో పాటు ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం సూచించింది. కఠిన శిక్ష ఉందనే భయం వల్ల మూకదాడులు జరుగకపోవచ్చుననే అభిప్రాయం ఈ తీర్పులో వ్యక్తమైంది. మూకదాడులకు పాల్పడేవారికి వీలైనంత ఎక్కువ శిక్ష విధించాలని సూచించింది. ఈ నేరాలపై వేగంగా రోజువారీగా విచారణ సాగించి సత్వర పరిష్కారం చేయాలని పేర్కొన్నది. ఈ దాడులను అరికట్టడానికి నోడల్ అధికారుల నియామకం వంటి పరిపాలనా చర్యలను కూడా కోర్టు సూచించింది. దాడులు జరిగిన ప్రాంతాల్లో అప్రమత్తం కావాలని వివరించింది. విధి నిర్వహణలో అధికారులు విఫలమైనా, కావాలని ఉపేక్ష వహించిన కఠిన చర్యలు తీసుకోవాలని కూడా న్యాయస్థానం సూచించింది. దీన్నిబట్టి మూకదాడులను నిరోధించాలని, తద్వారా చట్టబద్ధ పాలనను లౌకిక విలువలను పరిరక్షించాలని పరమోన్నత న్యాయస్థానం దృఢ సంకల్పంతో ఉన్నట్టు స్పష్టమవుతున్నది. సుప్రీంకోర్టు మూకదాడులను నిరోధించడానికి తీసుకోవలసిన చర్యలను సూచించడం బలహీన వర్గాల్లో ఆత్మస్థైర్యం నెలకొనడానికి దోహదపడుతుంది. చట్టబద్ధ పాలనపై విశ్వాసం నెలకొంటుంది. అయితే సుప్రీంకోర్టు సూచించినట్టు కఠిన చట్టాలు చేయడం, నోడల్ అధికారుల నియామకం వంటి చర్యల ద్వారా మూకదాడులు ఆగుతాయా అనే సందేహం మిగిలే ఉన్నది. సుప్రీంకోర్టు తీర్పులోని సూచనల పరిధి చట్ట పరిరక్షణ, ప్రభుత్వాల బాధ్యత అనే అంశానికే పరిమితమై ఉన్నది. కఠిన శిక్షలు పడుతాయనే భయం ఉంటే, దాడులు తగ్గుతాయనే భావన కూడా తీర్పులో దాగి ఉన్నది. ఇది కొంతవరకు ఫలితాలనిస్తుంది. కానీ మూకదాడులు పెచ్చరిల్లడానికి కారణాలేమిటి? వాటికి మౌలిక పరిష్కారం ఏమిటి అనే అంశంపై మరింత చర్చ జరుగవలసి ఉన్నది. మూక ఎవరినైనా కొట్టి చంపడం ఇప్పుడున్న చట్టాల ప్రకారమైనా పెద్ద నేరమే. అది శిక్షార్హమనే కనీస అవగాహన మూకలోని వ్యక్తులకు తెలియంది కాదు. దోషులను నిర్ధారించి శిక్షించడానికి ఇప్పుడున్న చట్టాలు కూడా సరిపోతాయి. న్యాయస్థానం చెప్పినట్టు ప్రత్యేక చట్టం చేసినంత మాత్రాన దాడులు ఆగిపోతాయా అనేది ఆలోచించాల్సిన విషయమే. మూక దాడులు ఈ మధ్యకాలంలోనే ఎందుకు పెరిగాయి? వాటిని అరికట్టడం ఎట్లా అనేది మరింత లోతుగా చర్చించుకోవడం అవసరం. సామాజిక విద్వేషాలు, అపోహలు, అనుమానాలు నెలకొన్న ఫలితంగానే చట్టబద్ధ పాలనకు భంగం కలిగే రీతిలో దాడులు సాగుతున్నాయనేది స్పష్టం. మూకదాడులు గత నాలుగేండ్లలో దేశవ్యాప్తంగా పెచ్చరిల్లిపోతున్నాయి. అల్ప సంఖ్యాకవర్గాల మీద, బలహీనవర్గాల మీద ఈ దాడులు సాగుతున్నాయి. సమాజంలోని వివిధ వర్గాల ఆహారపుటలవాట్లు, సంస్కృతీ సంప్రదాయాలు భిన్నంగా ఉంటాయి. అన్ని సామాజికవర్గాల వారు పరస్పర గౌరవంతో వ్యవహరించాలె. కానీ ఇటీవలి కాలంలో విద్వేష భావజాలం పెద్ద ఎత్తున ప్రచారం అవుతున్నది. అధికార పక్షం తమకు అనుకూలమనే భావన కూడా మూకలకు ఏర్పడిందా అనే అనుమానం కలుగుతున్నది. ఈ కారణంగానే చట్టం, శిక్షలు అంటే భయం లేకుండా మూకలు రెచ్చిపోతున్నాయా అనేది ఆలోచించవలసిన విషయం. ఇటీవల మూకదాడి ఆరోపణలతో అరెస్టయి, బెయిల్‌పై విడుదలైన వారికి ఘన స్వాగతం లభించింది. ఈ స్వాగత సత్కారాలలో సాక్షాత్తూ కేంద్ర మంత్రి ఒకరు పాల్గొన్నారు. విద్వేష భావజాలం వ్యాపించిన తరుణంలో ఇటువంటి చర్యలు ప్రమాదకర సంకేతాలను ఇస్తాయి. ఇటువంటి అరాచక పరిస్థితులను చక్కదిద్దాలనే చిత్తశుద్ధిని రాజకీయ నాయకత్వం ప్రదర్శించడమే ఈ సమస్యకు మౌలిక.

## బి.టెక్ తరగతులు ప్రారంభం

విజయనగరం : ఎంవిజిఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం బి.టెక్ ప్రధమ సంవత్సరం తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి 2018-19 విద్యా సంవత్సరంలో ప్రవేశాలు పొందిన విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మాన్సాస్ ట్రస్ట్ బోర్డు సభ్యురాలు పి.అదితి గజపతిరాజు, మాన్సాస్ ట్రస్ట్ కరస్పాండెంట్ డా.డి.ఆర్.కె.రాజు, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ పాలరాజు, కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.వి.ఎల్.రాజులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదితి పూసపాటి వంశీయుల ఔన్నత్యాన్ని వారి సేవా తత్పరతను వివరిస్తూ వారు విద్యావ్యాప్తికి చేసిన కృషిని వివరించారు. మాన్సాస్ కరస్పాండెంట్ డా.డి.ఆర్.కె.రాజు మాట్లాడుతూ కళాశాలలో ప్రవేశాలు పొందిన విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. ఎంవిజిఆర్ కళాశాల మాన్సాస్ విద్య సంస్థల్లో ప్రధానమైదని తెలిపారు. ఎంవిజిఆర్ కళాశాల పిల్లలు మరియు వారి తల్లిదండ్రుల యొక్క కలలను సాకారం చేయడానికి కృషి చేస్తుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.వి.ఎల్.రాజు మాట్లాడుతూ కళాశాలలో ఉన్న మౌళిక సదుపాయాలను గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు బాధ్యతతో వ్యవహరించినప్పుడు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. పాఠశాలవిద్యకు సాంకేతిక విద్య మధ్యన తేడాను గమనించి సెల్ఫ్ లెర్నింగ్‌ను అలవరచుకోవాలని అన్నారు. విద్యార్థులు క్లిష్టమైన ఆలోచనా సరళిని అలవరచుకొని జ్ఞానాన్వేషణ చేయాలని అన్నారు. కళాశాలకు పరిశ్రమలతో ఉన్న అవగాహనా ఒప్పందాల వలన విద్యార్థులకు అదనపు నైపుణ్యాలను పొందవచ్చునన్నారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎస్పీ పాలరాజు మాట్లాడుతూ విద్యార్థి ఇంటర్మీడియట్ నుండి ఇంజనీరింగ్‌కు వచ్చే దశ గందరగోళంగా ఉంటుందని అన్నారు. విషయ పరిజ్ఞానాన్ని ఒక అనుకూలమైన, సృజనాత్మకమైన వాతావరణంలో నేర్చుకోవాలని అన్నారు.

విద్య ప్రతీ విద్యార్థి తనకు తాను, తన కుటుంబానికి తద్వారా సమాజానికి ఉపయోగపడటానికి కావాల్సిన లక్షణాలను నేర్పిస్తుందని అన్నారు. ప్రతీ విద్యార్థి తెలుసుకునే దిశగా కాకుండా నేర్చుకునే దిశగా వెళ్లాలని సూచించారు. విద్యార్థి చదువుకునే దశలో తీసుకునే నిర్ణయాలు తార్కికమై నదిగాను, హేతుబద్ధమైనదిగాను, నైతికమైనదిగాను ఉండాలని సూచించారు.

## అమరం..... అఖిలం..... మన ప్రేమ..



సాలూరు : పట్టణంలోని సుమారు 23 సంవత్సరాల నుండి భిక్షాటన చేసుకుంటూ జీవిస్తున్న శంబర గ్రామానికి చెందిన సరేపల్లి బుచ్చన్న దొరకు చింతల్లికి 35 ఏళ్ళ క్రితం వివాహం అయింది. వివాహం అయిన కొన్నాళ్ళకు గ్రామంలోని చెరకు తోటలో కూలీ పనికి వెళ్లిన బుచ్చన్న దొరపై ఎలుగుబంటి దాడి చెయ్యటంతో తన రెండు కళ్ళను కోల్పోయాడు నాటి నుండి నేటి వరకు బుచ్చన్న భార్య అన్ని తానై భర్తను కంటికి రెప్పలా చూసుకుంటుంది. కటికపేద కుటుంబం కావటంతో వీరు పట్టణంలోని భిక్షాటనం చేసుకుంటూ జీవిస్తున్నారు. నిత్యం అనేక చోట్ల భార్య భర్తల మధ్య మనస్పర్థలు తగవులు ఒకరిని ఒకరు మోసం చేసుకొని జీవిస్తున్న ఈ అబద్దపు లోకంలో కల్లాకపటం లేని వారి ప్రేమ పలువురికి ఆదర్శం. పెళ్లినాటి ప్రమాణాలను మరువకుండా అన్ని తనే భర్తతో పాటు భిక్షాటనం చేసుకుంటూ వచ్చిన దానిలో తన భర్త ఆకలి తీర్చి తరువాత తన ఆకలి గురించి ఆలోచిస్తూ తన భర్తను కంటికి రెప్పలా చేసుకుంటుంది చింతల్లి. వీరి గురించి తెల్సిన వారు వారి మధ్య వున్న ప్రేమానుబంధాలకు పరవశించిపోతారు. భార్య భర్తల బంధం అయిన ప్రేమ అయిన నిలబడాలి అంటే కావాల్సింది డబ్బు కాదు. మనసులోని అవతలి వారిపై ప్రేమ నమ్మకం అని వాళ్ళ మధ్య ప్రేమానుబంధాలు చూసిన వారికి ఎవ్వరికైనా అర్థం కావాల్సిందే. వీరిని చూసిన వారు ప్రేమకు ప్రతిరూప బంధంగా భావిస్తారు.

## గీతం వర్సిటీకి అంతర్జాతీయ నిపుణులరాక

సాగర్‌నగర్ : పారిశ్రామిక రంగంలో ముఖ్యంగా రసాయన పరిశ్రమలు, ఔషధ పరిశ్రమలలో, ఎరువుల కర్మాగారాలలో ప్రమాద కర రసాయనాలను సురక్షిత విధానంలో ఏవిధంగా ఉపయోగించాలి అనే అశంపై పరిశ్రమల నిపుణులకు, పరిశోధనా కేంద్రాలలోని వారికి అవగాహన కలిగించేందుకు గాను ఇండో-యుస్ వర్క్ షాప్‌ను ఈ నెల 20,21 వ తేదీలలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం లో నిర్వహిస్తున్నారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ, అమెరికాలోని పసిఫిక్ నార్త్ వెస్ట్ లేబోరేటరీ, ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెస్టిసైడ్ ఫార్ములేషన్ టెక్నాలజీ సంయుక్తంగా ఈ వర్క్ షాప్‌ను నిర్వహిస్తున్నాయి.'రసాయనాల భద్రత పై పరిశ్రమల వారిని అప్రమత్తం చేయిడానికి నిర్ధేశించిన ఈ వర్క్ షాప్‌లో దేశ,విదేశ నిపుణులు, శాస్త్రవేత్తలు హజరవుతారని వర్క్‌షాప్ కో ఆర్డినేటర్, గీతం యుజిసి వ్యవహా రాల డైరక్టర్ ప్రొఫెసర్ సి.హెచ్.రామకృష్ణ తెలిపారు. రసాయనాల నిల్వ, రవాణా, అత్యవసర సమయాలలో స్పందించాల్సిన తీరు తెన్నులు, రసాయనాలను రెండు విధాలుగా ఏవిధంగా ఉపయోగించుకోవచ్చు అనే అంశాలపై పరిశ్రమలలోని వారికి అవగాహన కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు.దేశంలో గుజరాత్ విశ్వవిద్యాలయం, పంజాబ్ విశ్వవిద్యాలయం తరువాత చివరిగా విశాఖలో గీతం విశ్వవిద్యాలయం వేధికగా జరుగుతున్న ఈ వర్క్‌షాప్ ప్రాధాన్యత సంతరించు కుంది.

## కమ్యూనిటీ ఆర్గనైజర్ల ఎంపికలు లోపభూయిష్టం : మెప్మా ఎం.డికి లోక్‌సత్తా వినతి

విజయనగరం : కమ్యూనిటీ ఆర్గనైజర్ల ఎంపికలు చాలా లోపభూయిష్టంగా ఉన్నాయని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు గురువారం పట్టణానికి వచ్చేసిన మెప్మా ఎం.పి. చినతాతయ్యలకు వినతి పత్రం సమర్పించి వారితో చర్చించారు. మెప్మా సేవలు పేద ప్రజలకు పూర్తి స్థాయిలో అందేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లోని 2010 నుండి 2016 వరకూ విద్యార్థులకు అందే స్కాలర్‌షిప్స్ సక్రమమైన తీరులో అందలేదని అలాగే చాలా చోట్ల ప్రభుత్వం నుండివచ్చిన నిధులు ట్రైనింగ్‌ల పేరుతో దుర్వినియోగం జరిగినట్లు ఆరెపణలున్నాయని తెలిపారు. ట్రైనింగుల పేరుతో ఎస్సీ, ఎస్టీ నిధులలో కూడా అవే ఆరోపణలు వచ్చాయన్నారు. కొత్తగా వచ్చిన సాధికారిక మిత్రులు అధికార పార్టీ మెప్పుకోసమే పనిచేస్తున్నారన్న విమర్శలు ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. రుణాల మంజూరుకు వెంటనే ఆదేశాలు ఇవ్వాలని, అలాగే నూతన భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని ఆయన వినతి పత్రం ఇచ్చారు.

## కవి సమయం

### భూదేవి

భూదేవిని నేనేరా!
బాధలు చరించేదినేనేరా!
పుట్టింటి అలవాట్లు వదిలి
మెట్టింట్లో అనుభవాలు, అగచాట్లు
చవిచూడాలిరా!
అది మీ మంగజాతికి లేదురా!
'భూదేవి'
ప్రేమ - ప్రేమ అని వలవేస్తావు
ప్రేమిస్తే ఒక తప్పు
ఒట్టి మనిషిని చేసి
బాధలు పడు అని వదిలేస్తావు
ప్రేమించకపోతే ఇంకోతప్పు
యాసైడ్ దాడులు జరిపి
మా బ్రతుకులు బుగ్గిపాలు చేస్తావు
మీ మగజాతి కొందరి బుద్ధి
'భూదేవి'
నాతిచరామి అంటావు
అణా -పరక పసుపుతాడు కడతావు
నిండు నూరేళ్ల జీవితం
ప్రసాదిస్తానంటావు
వ్యసనాలకు బానిలౌతావు
వరకట్నం తెమ్మంటావు
ఉరిత్రాడు బిగిస్తావు
పుట్టెడు శోకం పెడతావు
ఐదోతనాన్ని దూరం చేస్తావు
'భూదేవి

- యల్. సిద్ధు
సెల్ : 7702977293

## పంచాంగం

మాసం : నిజ జ్యేష్ట ; తిథి : అష్టమి సా.5.47; చిత్త మ.1.17; రా.వ.6.56ల 8.33. | శుక్రవారం 20-07-2018

**మేషం** : మీ ఆశయాలు, అభిరుచికి తగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడ తాయి. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి ఒత్తిడి, చికాకులు అధికం అవు తాయి. హామీలు, మధ్య వర్తిత్వాలకు దూరంగా ఉండటం క్షేమదాయకం. వస్త్ర, బంగారు, వెండి రంగాల్లోని వారికి కలసివచ్చే కాలం.

**వృషభం** : ఆధ్యాత్మిక, సేవా, సాంఘిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చే సమయం ఆసన్నమవుతుందని గమనించండి. బంధుమిత్రులతో కలిసి దైవ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. స్త్రీలకు పనిభారం అధికం అవుతుంది.

**మిధునం** : ధనం విరివిగా వ్యయం అయినా సంతృప్తి, ప్రయోజనం ఉంటాయి. దైవ కార్యక్రమాలపట్ల ధ్యాస వహిస్తారు. రియల్ ఎస్టేట్ రంగాల్లోని వారికి నూతన వెంచర్లు అనుకూలిస్తాయి. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల్లోని వారికి పనిలో ఒత్తిడి, చికాకులు అధికం అవుతాయి.

**కర్కాటకం** : మెలకువ వహించండి. మీ అలవాట్లు, బలహీనతలు గోప్యంగా ఉంచండి. శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. ప్రేమికులు అవగాహనా రాహిత్యం అనర్థాలకు దారి తీస్తుంది. కోర్టు పనులు వాయిదా పడతాయి.

**సింహం** :ముఖ్యుల నుంచి అందిన ఆహ్వానాలు మీకు ఎంతో సంతృప్తినిస్తాయి. ఇతరులకు ధన వ్యయం, ధన సహాయం విషయంలో మెలకువ వహించండి. చేపట్టిన పనులు కొంత ఆలస్యంగానైనా సంతృప్తికరంగా పూర్తి చేస్తారు. కొబ్బరి, పండ్ల, పూల, పానీయ వ్యాపారులకు కలిసి రాగలదు. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తిగా సాగుతాయి.

**కన్య** : స్త్రీలు షాపింగ్ విషయాలలో అపరిచిత వ్యక్తుల పట్ల మెలకువ అవసరం. ఉద్యోగస్తులకు అధికారుల నుంచి గుర్తింపు, గౌరవం లభిస్తాయి. ప్రయోజనకరమైన విషయాలు చర్చించి సత్ఫలితాలు పొందుతారని చెప్పవచ్చు. రావలసిన ధనం అనుకోకుండా చేతికి అందుతుంది. పీచు, ఫోం, లెదర్ వ్యాపారస్తులకు శుభదాయకం.

**తుల** : ఉద్యోగస్తులకు ఒత్తిడి, పనిభారం అధికం అవుతుంది. స్త్రీలు షాపింగ్ వ్యవహారాలలో, అపరిచిత వ్యక్తులపట్ల మెలకువ అవసరం. మీ సంతానం కోసం నూతన పథకాలు రూపొందిస్తారు. మానసిక ఆందోళనవల్ల పెద్దల ఆరోగ్యం విషయంలో సంతృప్తి కానరాదు. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం క్షేమదాయకం.

**వృశ్చికం** : నూతన వ్యాపారాలు, లీజు, ఏజెన్సీలకు సంబంధించిన వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. కోర్టు వ్యవహారాలలో ప్లీడర్ల తీరు ఆందోళన కలిగిస్తుంది. నిరుద్యోగుల యత్నాలు ఒక కొలిక్కి రాగలవు. పెద్దలను ప్రముఖులను కలుసుకోగలుగుతారు.

**ధనుస్సు** : రాజకీయ రంగాలలోని వారికి ప్రత్యర్థులవల్ల సమస్యలు తప్పవు. పత్రిక, ప్రైవేటు సంస్థలలోని వారికి శ్రమాధిక్యత, పనిభారం అధికం అవుతాయి. ఉన్నత వ్యక్తులతో పరిచయాలు మీ పురోభివృద్ధికి తోడ్పడుతాయి. లిటిగేషన్ వ్యవహారాలలో జాగ్రత్త వహించండి. నిరుద్యోగులు మిత్రుల ప్రోత్సాహంతో ఉపాధి పథకాలవైపు ఆసక్తి కనబరుస్తారు.

**మకరం** : రావలసిన ధనం అందటంతో విలువైన వస్తువులు అమర్చుకోవాలనే మీ కోరిక నెరవేరుతుంది. బేకరీ, తినుబండారాల వ్యాపారులకు లాభదాయకం. పోస్టల్, కొరియర్ రంగాల వారికి ఆశాజనకం. వృత్తులు, చిరు వ్యాపారులలో నూతన ఉత్సాహం కనిపిస్తుంది. కాంట్రాక్టర్లకు అధికారులతోను, కార్మికులతోనూ సమస్యలు తప్పవు.

**కుంభం** : స్త్రీలకు ప్రతి విషయంలోనూ ఓర్పు, ఏకాగ్రత అవసరం. ఆడిటర్లకు, వైద్య రంగాల వారికి శ్రమాధిక్యత తప్పదు. ప్రేమికులకు పెద్దల నుంచి వ్యతిరేకత, ఇబ్బందులు తప్పవు. షేర్లు లాభదాయకంగా ఉంటాయి. విద్యా ర్థులకు వాహనం నడుపుతున్నప్పుడు మెలకువ అవసరం. దైవ, సేవా కార్య క్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**మీనం** : ప్రైవేటు సంస్థలు, పత్రికా రంగంలోని వారికి అధికారులతో ఇబ్బందులు తప్పవు. విద్యార్థులు అనవసర భయాందోళనలు విడనాడి శ్రమించినా జయం పొందగలరు. ఆర్థిక వ్యవహారాలు సంతృప్తికరంగా సాగుతాయి. మీ మంచి తనంతో ఇతరులను ఆకట్టుకుంటారు.

## సంకీర్తన

## ఈ పుష్కరిణిలో స్నానం చేస్తే చాలు!



కొలువైన పరమ పవిత్రమైన క్షేత్రాలలో 'గురువాయూర్' ఒకటి. దేవతల గురువైన బృహస్పతి .. వాయుదేవుడు కలిసి ఇక్కడ కృష్ణుడి మూర్తిని ప్రతిష్ఠించడం వలన ఈ క్షేత్రానికి ఈ పేరు వచ్చింది. ఇక్కడి 'రుద్ర తీర్థం' మహిమాన్వితమైనదిగా చెప్పబడు తోంది. ఈ తీర్థంలో స్నానం చేసినవారు వ్యాధుల నుంచి బయటపడతారనడానికి అనేక నిదర్శనాలు వున్నాయి.

తన తండ్రి 'పరీక్షిత్తు' మహారాజు 'తక్షకుడు' అనే పాము కాటు కారణంగా మరణించడంతో, ఆయన కుమారుడైన 'జనమేజయుడు' సర్పజాతి పట్ల ద్వేషంతో 'సర్పయాగం' చేశాడు. అలా అనేక సర్పాలను చంపిన పాప ఫలితంగా ఆయనకి 'కుష్ఠు వ్యాధి' సంక్రమించింది.

ఆ వ్యాధితో బాధపడుతోన్న ఆయనకి పరశురాముడు తారసపడతాడు.' 'గురువాయూర్'లోని 'రుద్ర తీర్థం'లో స్నానమాచరించమని చెబుతాడు. దాంతో ఆయన శ్రీకృష్ణుడిని ఆరాధిస్తూ అనునిత్యం ఆ తీర్థంలో స్నానమాచరిస్తూ వస్తాడు. ఫలితంగా కొంతకాలానికి అతని వ్యాధి పూర్తిగా తగ్గిపోతుంది. ఇలా ఈ తీర్థంలో స్నానమాచరించి వివిధ రకాల వ్యాధుల బారి నుంచి బయటపడినవాళ్లు ఎంతోమంది వున్నారని చరిత్ర చెబుతోంది.

## ఇక్కడి శిల్పకళ చూసి తీరవలసిందే!

ప్రాచీన క్షేత్రాలను దర్శించినప్పుడు అక్కడి శిల్పకళ అద్భుతమనిపిస్తుంది .. ఆశ్చర్యానందాలను కలిగిస్తుంది. అలా శిల్పకళతో సహా విలసిల్లే క్షేత్రాలలో ఒకటి చిత్తూరు జిల్లా 'సోంపాళ్యం'లో కనిపిస్తుంది. ఇక్కడ ఆవిర్భవించిన చెన్నకేశవస్వామికి విజయనగర రాజులు ఆలయాన్ని నిర్మించినట్టు చరిత్ర చెబుతోంది.

సువిశాలమైన ప్రదేశంలో ఈ ఆలయం నిర్మించబడింది. పొడవైన ప్రాకారాలు .. మంటపాలు .. స్తంభాలు ఆలయ వైభవానికి అద్దం పడుతుంటాయి. గర్భాలయంలో చెన్నకేశవస్వామి .. ప్రత్యేక మందిరంలో లక్ష్మీదేవి పూజలు అందుకుంటూ వుంటారు. ఈ ఆలయంలో గోడలు .. స్తంభాలు .. మంటపాలు అన్నీకూడా అలనాటి శిల్పకళా వైభవాన్ని ఆవిష్కరిస్తుంటాయి.

పురాణ దృశ్యాలతో పాటు ప్రత్యేక శిల్పాలు ఔరా! అనిపించకమానవు. అమరశిల్పి జక్కన్న .. ఆయన శిష్య బృందం ఈ శిల్పాలను మలిచారని చెబుతారు. అందమైన ఆ శిల్పాలను వాళ్లు మలిచింది రాయితోనా .. మైనంతోనా అనే ఆశ్చర్యం కలిగేంతగా ఆ శిల్పకళ ఉంటుంది. స్వామివారి మహిమలతో పాటు .. అలనాటి శిల్పుల అద్భుతమైన శిల్పకళా చాతుర్యం కారణంగా, ఈ క్షేత్రం మరింత విశిష్టతను సంతరించుకుని కనిపిస్తుంది.



రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

# వికలాంగులకు భోజనాలు ఏర్పాటు

భీమునిపట్నం : పిట్ట చిన్నారావు వర్ధంతి సందర్భంగా దీపాల్ భవన్ వికలాంగులకు ఆయన కుటుంబ సభ్యులు భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ టీడీపీ కౌన్సిలర్ పిట్ట శ్రీను మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మాతో చేయించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వుయ్ కేర్ యు సభ్యులు ఈవిధంగా ఫంక్షన్ లోను మిగిలిన భోజనంను అనాధలకు అందించడం వలన వారు ఎంతో శ్రమిస్తారని అన్నారు. అనంతరం భోజనం ఏర్పాటు చేసినందుకు వుయ్ కేర్ యు సంస్థ ఇన్ ఛార్జ్ వెంపాడ శ్రీనివాస్ రెడ్డి వారికి ధన్యవాదాలు తెలిపారు.

ఇంకా ఈ కార్యక్రమంలో సభ్యులు వెంకటలక్ష్మి,సూరి తదితరులు పాల్గొన్నారు.

# ఒఎల్‌పురం పంచాయతీ అభివృద్ధి రూ.4కోట్ల ఖర్చు

మంత్రి అయ్యన్నపాత్రుడు



గ్రామంలో పర్యటిస్తున్న మంత్రి అయ్యన్న



మొక్కలను నాటుతున్న దృశ్యం

నర్సీపట్నం : ఒఎల్‌పురం పంచాయతీలో అభివృద్ధికి రూ.4 కోట్లు ఖర్చు చేసినట్లు రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. గురువారం నర్సీపట్నం మండలం ఒఎల్‌పురం పంచాయతీ కెఎల్‌పురం గ్రామంలో గ్రామదర్శిని, గ్రామ వికాశం కార్యక్రమంల నిర్వహించారు. ముందుగా ఆయన గ్రామాల్లో మొక్కలు నాటారు. అనంతరం జరిగిన సభలో మంత్రి అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ గ్రామంలో 17 సిమెంటు రోడ్లు వేయడమైందని, ఫించనులు 209 మందికి పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో 13వేల గ్రామాలు ఉండగా 55 లక్షల మందికి ఫించనులు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ఒంటరి మహిళలకు ఫించనులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇంటిలో పెద్ద మనిషి ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబంను ఆదుకోవడానికి చంద్రన్న భీమా పథకం ముఖ్య మంత్రి ప్రవేశ పెట్టారని, దీనికి రూ. 15 బీమా చెల్లిస్తే ప్రభుత్వం నుండి రూ.5 లక్షలు, ఆలాగే పార్టీ సభ్యత్వం ఉంటే మరో రూ.2లక్షలు అందుతుందన్నారు. గృహాలకు రూ.1.50లక్షలు ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఈ డబ్బును తిరిగి చెల్లించే అవసరంలేదని తెలిపారు. నర్సీపట్నంలో సుమారు 7 వేల గృహాలు మంజూరు చేయడం జరిగిందన్నారు.రాష్ట్రంలో 18 వేల కిలోమీటర్ల రోడ్లను వేయడమైం దన్నారు. చంద్రన్న పెళ్లి కానుక కు పెళ్లి రోజుకు 15 రోజులు ముందుగానే దరఖాస్తు చేసుకోవాలన్నారు. నీరు-చెట్టు కార్యక్రమంలో ఇప్పటికే 18 కోట్ల రూపాయలు ఇవ్వడమైందని చెప్పారు. డ్వాక్రా మహిళలకు రూ.8 వేల రుణమాఫీ చేయడమైందని, ఇంకా రూ.2 వేల వస్తున్న ఆగస్టులో ఇస్తే 10 వేల రూపాయలు రుణం తీర్చడం అవుతుందని పేర్కొన్నారు. రుణ మాఫీ 2014 నాటికి గ్రూపులో ఉన్న వారికి మాత్రమే వర్తిస్తుందని చెప్పారు. ఆదరణ కార్యక్రమంనకు 9 వందల కోట్లు. జిల్లాలో అర్హులైన 45 వేల మందికి ఆదరణ పథకం ఇస్తున్నట్లు తెలియజేశారు. సాధికార మిత్ర 30 గృహాలకు ఒక సాధికార మిత్ర ఉంటారని, ఈ కుటుంబాల సమాచారంను ముఖ్యమంత్రి చేరవేస్తారన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో 40 స్మశానాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అందుకు కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్య కార్యక్రమాలను మాత్రమే తెలియజేయడమైంద న్నారు. ఇంకా చాలా పథకాలు ఉన్నాయన్నారు. కోట్లాది రూపాయలతో నియోజకవర్గం అభివృద్ధి చేయడమైందని, ఈ గ్రామం ప్రజల కోరిక మేరకు లింక్ రోడ్ కావాలని, డ్వాక్రా సంఘాలకు కమ్యూనిటీ హాలు, వాటర్ ట్యాంక్ కూడా మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం గ్రామాల్లో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సుకల రమణమ్మ, మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు లాలం శ్రీరంగస్వామి, పంచాయతీ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆగస్టు 10వ తేదీన గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష

భీమునిపట్నం : జిల్లాలోని ప్రభుత్వ గురుకుల పాఠశాల లో 6,7తరగతులలో ఖాళీల భర్తీకి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు భీమిలి ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామరాజు తెలిపారు.భీమిలి, అచ్యుతాపురం, నర్సీపట్నం ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాల లో ,6,7వతరగతి లో వివిధ కేటగిరి ల లో ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. ఇందుకుగాను ఆగస్టు 10వతేదీన ప్రవేశ పరీక్ష భీమిలి ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాల లో నిర్వహించనున్నట్లు తెలిపారు. అయితే విద్యార్థినీ విద్యార్థులు గ్రామీణ ప్రాంతాలకూ చెందిన వారై గత ఏడాది ప్రభుత్వ పాఠశాలలో చదువు కొని ఉండాలని, తల్లి దండ్రులు వార్షిక ఆదాయం రూ.లక్ష లోపు ఉండాలని మాజీ సైనికోద్యోగుల పిల్లలకు ఆదాయ పరిమితి లేదని అన్నారు. ధరఖాస్తులు చేయవలసిన వారు ఎపిఆర్ జెడిసి అనే వెబ్ సైట్ ద్వారా ధరఖాస్తులు డౌన్లోడ్ చేసుకొని అదే వెబ్సైట్ ద్వారా పంపించాలని అన్నారు .పూర్తి వివరాలకు 9866559618నంబర్ ను సంప్రదించాలని తెలిపారు.

### ధర్మవరంలో నిలిచిన నీటి సరఫరా

యలమంచిలి రూరల్ : యలమంచిలి పట్టణంలోని ధర్మవరంలో మూడు రోజులుగా తాగునీటి సరఫరా నిలిచి పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొళాయిలు తప్ప ఈ ప్రాంతానికి వేరే ఆధారం లేదు. తాగునీటి కోసం మహిళలు బిందెలు పట్టుకొని దూర ప్రాంతాలకు వెళుతున్నారు. ఇక్కడ ఎస్సీ కాలనీలోనూ ఇదే పరిస్థితి ఎదురైంది. విద్యుత్ సరఫరాలో అంతరాయం, సాంకేతిక లోపాల కారణంగా ఈ పరిస్థితి ఎదురైంది. ధర్మవరానికి పూర్తి స్థాయిలో తాగునీరు సరఫరా అయ్యేలా చూడాలని మహళలు కోరుతున్నారు.

### నేడు బట్టపణుకులలో గ్రామదర్శి

కొయ్యూరు : మండలంలో బట్టపణుకుల గ్రామంలో నేడు గ్రామదర్శిని, గ్రామ వికాసం కార్యక్రమం జరగనుంది. దీనికి పాడేరు ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పాల్గొననున్నారు. మండలంలోని టిడిపి, నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని టిడిపి శ్రేణులు కోరారు.

# అంధకారంలో చీడిపల్లి

## పిడుగుపాటుకు మరమ్మత్తులకు గురైన సోలార్ సిస్టం



సాంకేతిక సమస్య ఏర్పడిన పవర్ రిసీవింగ్ సిస్టం

కొయ్యూరు : విద్యుత్ సరఫరాకు ఏర్పాటు చేసిన సోలార్ పవర్ సిస్టం మరమ్మత్తులకు గురవడంతో బూదరాళ్ల శివారు చీడిపల్లి మూడు నెలలుగా అంధకారంలో మగ్గుతోంది. ఈ గ్రామంలో 56 ఇళ్లలో 250 పైబడి జనాభా ఉంది. మండల కేంద్రానికి 18కిలోమీటర్ల దూరంలో కొండల మధ్య కారడవిలో ఉన్న ఈ గ్రామానికి విద్యుత్ సరఫరా లేదు. 2012లో గ్రామానికి సోలార్ సిస్టం ద్వారా విద్యుత్ సౌకర్యాన్ని కల్పించారు. ఏపిఈపిడిసిఎల్ వారి పర్యవేక్షణలో సోలార్ సిస్టంతో పవర్ సరఫరా యూనిట్‌ను నెలకొల్పారు. నిర్వహణ లేక ఏర్పాటు చేసిన ఆరుమాసాలకే పవర్ సేవింగ్ బ్యాటరీలు పాడపోయాయి. ఈ విషయమై పలు పర్యాయాలు విద్యుత్‌శాఖ సిబ్బందికి గ్రామస్థులు ఫిర్యాదు చేసినా పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ఒకసారి పాడైతే మరమ్మత్తులు చేయించారు.

మూడు నెలల క్రితం సోలార్ పవర్‌ప్లాంట్‌కు కూత వేటు దూరంలో పడిన పిడుగుకు బ్యాటరీ బ్యాకప్ చేసే బాక్సులో సాంకేతిక లోపంతో ఏర్పడి పాడైంది. అప్పటి నుంచి చీడిపల్లి గ్రామం అంధకారంలో ఉంది.

రేషన్ దుకా ణాల నుంచి కిరోసిన్ నిలుపుదల చేయడంతో సాయంత్రమైతే అంధకారం అవుతుంది. రాత్రి సమయాల్లో విషసర్పాలు, అడవి జంతువులు గ్రామంలోకి చొరబడి గ్రామస్థులను భయ పెడుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు స్పందించి గ్రామానికి సోలార్ పవర్ సిస్టమ్‌ను బాగు చేయించాలని చీడిపల్లి వాసులు కోరుతున్నారు.

# మన గ్రామం - మన విశాఖి



భీమునిపట్నం : భీమిలి మండలం పెదనాగమయ్యపాలెం లో దీవిస్ వారి ఆర్థిక సహాయంతో సెంట్రల్ లైటింగ్ అలాగే మత్స్య కారులకు వంటపాత్రలు నియోజక వర్గ ప్రతినిధి చిక్కాల విజయ బాబు, భీమిలి మండల అధ్యక్షురాలు యరబాల కృష్ణవేణి, జెడ్పిటీసి సరగడ అప్పారావులు అందజేసారు. అనంతరం మన గ్రామం -మన విశాఖ కార్యక్రమం పారిశుధ్య కార్య క్రమాన్ని ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో డి.ఎల్.డి. చైర్మన్ గాడు వెంకటప్పడు, ఎం.పి.డి.వో. ఇ.హరి ప్రసాదరావు ,వైస్ ఎం.పి.పి. గరికిన నాగమణి, సర్పంచ్ హరి, మండల పార్టీ అధ్యక్షులు డి.ఎ.ఎన్.రాజు, యరబాల.అనీల్ ప్రసాద్, మాన్యాల సోంబాబు తదితరులు పాల్గొన్నారు. స్థానిక శ్రీ రామా మారుతి యువజన సేవాసంఘం సభ్యులు సుమారు 30 మంది పాల్గొని చిన నాగమయ్యపాలెం మరియు పెద నాగమయ్యపాలెం శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లారు.

# అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం



భీమునిపట్నం : భీమిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి విజయ్ బాబు భీమిలి కార్యాలయంలో ఆనందపురం మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు మరియు ఎంపీటీసీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జరుగుతున్న అబివృద్ధి పనులపై మరియు రాబోవు రోజులలో ప్రణాళికల పై సుదీర్ఘంగా చర్చించారు. గంటా గ్రూపు సిఈఓ రామ్ మాట్లాడుతూ జరిగిన అభివృద్ధి గురించి ప్రజలకు తెలియజేయాలని, అందుకు సోషల్ మీడియాను ఉపయోగిం చాలని కోరారు. నియోజకవర్గ ప్రతినిధి చిక్కాల.విజయబాబు మాట్లాడుతూ కార్యకర్తలు, నాయ కులు, ప్రజల యొక్క అవసరాలను మంత్రివర్యుల దృష్టి కి నేరుగా తీసుకొని రావాలని అన్నారు. జరిగిన అభివృద్ధి పనులు, కావలసిన అభివృద్ధి పనులు మరియు ఇతర ముఖ్య విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ కోరాడ నాగ భూషణరావు, గిడ్డంగుల డైరెక్టర్ మణిశంకర్ నాయుడు, అనందపురం పార్టీ అద్యక్షులు బి.ఆర్.బి.నాయుడు, బమ్మిడి ఉమ, సర్పంచ్ లు,ఎం.పి.టి.సిలు ముఖ్య నాయుకులు పాల్గొన్నారు.

## అధ్వాన్నంగా కాముడుపాలెం రోడ్డు



రోలుగుంట : మండలంలోని కుసర్లపూడి పంచాయతీ శివారు కాముడుపాలెం గ్రామానికి వెళ్లే రోడ్డు అధ్వాన్నంగా ఉంది. మట్టి రోడ్డు కావడంతో వర్షాకాలంలో స్థానికులు రాకపోకలకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. రోడ్డు మొత్తం బురదమయం కావడంతో నరకయాతన అనుభవిస్తున్నారు. గతంలో రొంగలిపాలెం నుంచి కాముడుపాలెం వరకు తారురోడ్డుగా మార్చినా కాముడుపాలెం నుంచి చెట్టుపల్లి వెళ్లే మార్గాన్ని మాత్రం అలాగే వదిలేశారు. ఎప్పటి నుంచో దీన్ని తారురోడ్డుగా అభివృద్ధి చేయాలని ప్రజలు విన్న విస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలి



కొయ్యూరు : కాలుష్య వాతావరణం ననుండి మంచి స్వచ్ఛమైన వాతావరణంలోకి రావాలంటే ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని కొయ్యూరు ఎస్సై రుక్మంగధరరావు పిలుపునిచ్చారు. గురువారం కొయ్యూరు పోలీస్‌స్టేషన్ ఆవరణలో వనం మనం కార్యక్రమంలో భాగంగా 30 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాతావరణంలో కాలుష్య నివారణకు మొక్కలు దోహదపడతాయన్నారు. కావున అందరూ మొక్కల సంరక్షణకు కృషి చేయాల్సిన బాధ్యత, అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు, మంప పోలీసు సిబ్బంది ఉన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలి

విశాఖపట్నం : భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకుల సమావేశం గురువారం గాజువాక పార్టీ కార్యాలయం(షీలానగర్ STBL)లో జరిగింది. బీజేపీ నగర అధ్యక్షులు ఎం.నాగేంద్ర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ, బీజేపీ రాష్ట్ర ఎన్నికల కమిటీ కన్వీనర్ సోము వీర్రాజు ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా సోము వీర్రాజు కార్యకర్తలను మాట్లాడుతూ ప్రతి వార్డులోనూ కేంద్ర ప్రభుత్వ పథకాలను, నరేంద్ర మోడీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పోలింగ్ బూత్ స్థాయిలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడం కొరకు కార్యకర్తలు, నాయకులు సమిష్ఠిగా కృషి చేయాలన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కి ఇచ్చిన నిధులు, రాష్ట్రంలో ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వ విద్య సంస్థల గురించి ప్రజలకు తెలియ జేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అవినీతిని ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ వైస్ ఛైర్మన్ కాశీ విశ్వనాథరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీవీ నారాయణరావు, పృధ్వీరాజు, సుబ్బరామిరెడ్డి, నరేంద్ర ప్రకాష్, ప్రకాష్ రెడ్డి, బుద్ధా లక్ష్మీనారాయణ, నగర ప్రధాన కార్యదర్శి అప్పలకొండ యాదవ్, రవీంద్ర రెడ్డి, కేశవకాంత్, పార్లమెంట్ కన్వీనర్ జీసీ నాయుడు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.



**మహారాజశ్రీ అనకాపల్లి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**I.A 639/2017 O.S 362/2004**

**బిట్వీన్**

**బొడ్డేపల్లి వెంకటస్వామి వగైరాలు ...ప్లెయింటిఫ్స్**

**అండ్**

**వంగలపూడి సన్యాసి వగైరాలు ...డిఫెండెంట్స్**

**టు**

**R6 - పెట్టల అప్పల నర్సమ్మ W/o. అప్పలరాజు, వయసు 50సం॥లు, హిందూ, గృహిణి, అయ్యప్పస్వామి గుడి దగ్గర, షీలానగర్, విశాఖపట్నం.**

**R8 - ఉదిరి పైడమ్మ, W/o. అప్పారావు, వయసు 50సం॥లు, హిందూ, గృహిణి, నివాసం S.C కోలనీ, అగనంపూడి సత్రం దగ్గర, గాజువాక మండలం.**

పై కోర్టు వారు మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు అందుకోనందున మీ హాజరు నిమిత్తం **24-07-2018తేదీకి** వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజు **ఉ.10.30ని॥లకు** మీరు స్వయంగా గాని, లేక లాయరు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడును.

**P.A.నరసింహ**
**B.అప్పారావు**
**అడ్వకేట్స్,**
**అనకాపల్లి.**

# చిన్నారులకోసం కొనసాగుతున్న గాలింపు



యానాం/ఐ.పోలవరం: పసుపులంక పడవ ప్రమాదంలో గల్లంతైన విద్యార్థినిలు కోసం గాలింపు కొనసాగుతుంది. గురువారం సముద్ర సంగం, వివిధ పాయలలో 15 బృందాలు గాలింపు కొనసాగించారు.

ఈ నెల 14న జరిగిన పడవప్రమాద ఘటనలో ఇప్పటివరకు నాలుగు మృతదేహాలు లభ్యం కాగా మరో ముగ్గురు విద్యార్థినుల కోసం ఆచూకీ దక్కేవరకు ఈ గాలింపు కొనసాగిస్తామని హెూమంత్రి నిమ్మ కాయల చినరాజప్ప, జిల్లాకలెక్టర్ కార్తికేశ మిశ్ర, ఎస్పి విశాలగున్ని, ప్రకటించిన నేపధ్యంలో ఆచూకీ కోసం ఈ బృందాలు గాలింపు చర్యలు ఉదయం 6 గంటల నుండి రాత్రి 6 వరకు గాలిస్తున్నారు. చీకటిపడిన తరువాత ఈ బృందాలన్ని స్థానిక బెజవాడ గార్డెన్స్‌లోని అగ్నికుల క్షత్రియ కల్యాణ మండపంలో బసచేసి తెల్లవారు జామున గాలింపుకు వెళ్తున్నారు. వీరికి స్థానిక మత్స్య కారులు సహాయ సహకారాలు అందించడంతో వివిధ పాయలలోను మడఅడవు లలోను విరామం లేకుండా గాలిస్తున్నారు. తల్లి దండ్రులు కడసారి చూపుకోసం విద్యార్థినిల ఆచూకీకోసం వీరు శ్రమిస్తున్నారు. ఈ క్షణానైనా ఆచూకీ తెలుస్తాదన్న ఆచూకి తెలుస్తాదని ఆశతో గాలిస్తున్నాట్లు ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు అన్నారు.

# అంగనవాడి వర్కర్‌కు న్యాయం చేయాలి

తాళ్లరేవు: పోలేకూరు అంగనవాడి కేంద్రంలో వర్కర్‌గా పనిచేస్తున్న సాధనాల మంగాదేవికి ప్రభుత్వం న్యాయం చేయాలని వైఎస్ఆర్‌సిపి వాణిజ్యవిభాగ కన్వీనర్ కిల్లపూడి నాగేశ్వరరావు, డిమాండ్‌చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో 16 సంవత్సరాలు హెల్పరుగా పనిచేస్తున్న మంగా దేవికి అన్ని అర్హతలు ఉండటంవలనే వర్కర్‌గా పదోన్నతి కల్పించారన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా అంగన్‌వాడి కేంద్రానికి తాళం వేసి విధులకు ఆటంకం కల్గించి కుల వివక్ష చూపిన సర్పంచ్, కొందరి వ్యక్తులపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుల చేసినప్పటికీ కేసులు నమోదుచేసినా ఇప్పటి వరకు వారిని అరెస్టుచేయకపోవడం దారుణం అన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా చట్టవ్యతి రేకంగా వ్యవరిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసు కొని మంగాదేవికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సర్పంచ్‌పై కేసునమోదుచేసినా ఇప్పటి వరకు అరెస్టు చేయకపోవడం టిడిపి నాయకు డు కావటం వల్లనే అధికారులు నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపిం చారు. ఈ వ్యవహారంపై డిఎస్‌పి ఈ కేసును కోర్టుకి సిఫార్సుచేయాలని కోరారు.

# రెండు గ్రామాల మధ్య సరిహద్దు వివాదం

## ఆందోళనకు దిగిన ఎఫ్‌కెపాలెం, కందరాడ గ్రామస్తులు



పిఠాపురం : రెండు గ్రామాల మధ్యన జరిగిన సరిహద్దు వివాదం చిరిగి చిరిగి గాలివానగా మారింది. గ్రామాల మధ్యన సరిహద్దులను రెవెన్యూ అధికారులు తేల్చకపోవడంతో ఇరుగ్రా మాల మధ్యన గత 2 నెలలలుగా వివాదం చోటుచేసుకుంది. ఇటీవల వైయస్సార్‌సిపి, తెదేపా పార్టీలకు చెందిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. దీంతో ఇరుగ్రామస్తుల మధ్య వివాదం రాజుకుంది. కందరాడ, ఎఫ్‌కెపాలెం గ్రామస్తులు సరిహద్దు స్థల వివాదం తేల్చాలని ఆందోళనకు దిగారు. ఎఫ్‌కెపాలెం వాసులు జల్లూరు - సామర్లకోట రోడ్డులో రాస్తారోకో నిర్వహించారు. దీంతో వాహనాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మండల తహశిల్దార్ బి.సుగుణ, సిఐ బి.అప్పారావులు గ్రామస్తులతో చర్చలు జరిపినా మాది అంటే మాది అని వాదనలకు దిగారు. సరిహద్దు వివాదంపై శుక్రవారం తహశిల్దార్ కార్యాలయంలో సమావేశ ఏర్పరిచి ఈ సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.

# దళిత గిరిజన సింహగర్జన సభను జయప్రదం చేయాలి

## మంద కృష్ణ మాదిగ



అన్నవరం: తు.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం స్ధానిన పంపాసత్రంలో జరిగిన దళిత గిరిజన మహసభ స్ధానిక ఎమ్‌అర్ పియస్ నాయకుడు ఇండుగపల్లి.నూకరాజు ఆద్వర్యంలో జరగగా దానికి ముఖ్య అతిధిగా ఎమ్ఆర్ పియస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో దళిత. గిరిజన, మాన, ప్రాణ, ధన, ఆస్తులను కాపాడుకోవడానికి అత్యాచారాల నిరొధక చట్టము మనకు రక్షణ కవచం. ఈ చట్టానికి ఉన్న బలాన్ని తగ్గించి, భవిష్యత్తులో ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసి మనకు చట్ట పరమైన ఎటువంటి ఆధారము లేకుండా చేసేందుకు అగ్రకుల పాలకులు కుట్ర చేసి, సుప్రీంకోర్టును కూడా ప్రభావితం చేయడానికి కుట్రలు పన్నుతున్నారు. కావున అదే స్పూర్తితో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్‌ను రాజ్యాంగంలో 9 వ సెడ్యుల్‌లో చేర్చాలని డిమాండ్ చేస్తూ ఆగష్టు 8వ తేదీన దేశ రాజధాని ఢిల్లీలో మరో దళిత గిరిజన సింహగర్జన మహాసభను నిర్వహిస్తున్నా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి. రవికుమార్ మాదిగ, కొత్తపల్లి. రఘు మాదిగ, శ్రీ మాదిగాని గురునాధం, ఉసిరిపాటి.బ్రహ్మయ్య మాదిగ, దూలపల్లి. సుబ్బారావు మాదిగ, మందా. వెంకటేశ్వరరావు మాదిగ మరియు స్ధానిక మాదిగ దండోర నాయకులు ఇండుగపల్లి. నూకరాజు, పలివెల.కొండలరావు, పలివెల.సతీష్, స్ధానిక మాలమహనాడు నాయకులు శెట్టిబత్తుల. కుమార్ రాజా, రాజాల. చిట్టిబాబు, సరమర్ల. మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

తాళ్లరేవు: వి.మల్లవరం పంచాయతీ చిన్నపేట గ్రామానికి చెందిన బళ్ళ త్రిమూర్తులు బుధవారం విద్యుత్‌ఘాతానికి గురై మృతిచెందినట్లు కోరంగి ఎఎస్ఐ కెఎస్ఎన్ మూర్తి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో త్రిమూర్తులు టివి రావడంలేదని కేబుల్ వైర్లను పరిశీలిస్తుండగా అకస్మాత్తుగా విద్యుత్ షాక్‌కు గురై అక్కడిక్కడ మృతిచెందినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించామని కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఉమర్ ఆలీషాను దర్శించుకున్న జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు గొరకపూడి



పిఠాపురం : గురువారం స్థానిక శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నవమ పీఠాధిపతి డా॥ఉమర్ ఆలీషా గురువర్యులను జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు గొరకపూడి చిన్నయ్య దొర పిఠాపురం గోర్స రైల్వే గేట్ వద్ద గల పూర్వ అశ్రమంలో కలిసి గురువర్యుల ఆశీస్సులు స్వీకరించారు. ఈ సందర్భంగా చిన్నయ్య దొర గారు మాట్లాడుతూ ఉమర్ ఆలీషాకి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన ఎపి గ్రీన్‌ఆవార్డు గాను నాకు చాలా సంతోషంగా వుందని, ఉమర్ ఆలీషా రూరల్ డెవల్‌పమెంట్ ట్రస్ట్ స్థాపించి పర్యావరణమే కాకుండా అనేక విభాగాలలో దేశ వ్యాప్తంగా ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తున్న ఉమర్ ఆలీషా గురువర్యులకి కేంద్ర ప్రభుత్వం గుర్తించి ఆయనకు పద్మశ్రీ పురస్కారం అందించ వలసిందిగా ఆకాంక్షిస్తున్నానని తెలియజేశారు.

# వర్సిటీని సందర్శించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

విశాఖపట్నం : ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చందబ్రాబు నాయుడు ఆగష్టు 17వ తేదీన సందర్శించ నున్నారని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు తెలిపారు. జ్ఞాన ధార కార్యక్రమంలో భాగంగా ఆయన విద్యార్ధులతో సమావేశ మవుతారన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వహణపై వీసీ వర్సిటీ ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహించే కార్యక్రమలో ప్రతిభ అవార్డుల గ్రహీతలు, క్రీడ పురస్కార గ్రహీతలు, ఐఐఎం, ఐఐపిఇ, డిఎస్ఎన్ఎల్‌యూ, జెఎన్‌టియూ, వర్సిటీ విద్యార్ధులు, అనుబంధ కళాశాలల విద్యార్ధులు పాల్గొంటారన్నారు. 17వ తేదీ ఉదయం వివిధ రంగాల ప్రముఖుల ప్రసంగాలు ఉంటాయని, మద్యాహ్నం నుంచి ఒక అంతర్జాతీయ ప్రముఖునిగా స్వయంగా ముఖ్యమంత్రి విద్యార్థుల నుద్దేశించి ప్రసంగించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమాల నిర్వహణ, సమన్వయం చేయడానికి ఒక కమిటిని నియమించడం జరిగిందన్నారు.

# లారీల బంద్‌కు సిపిఎం మద్దతు

విశాఖపట్నం: పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని, టోల్‌ప్లాజ్ రేట్లు, ఇన్సూరెన్స్ ప్రీమియం, జిఎస్టీ తదితర సమస్యలపై ఎపి లారీ వానర్స్ అసోసియేషన్ చేస్తున్న బంద్‌కు సిపిఎం విశాఖ జిల్లా కమిటీ సంపూర్ణ మద్ధతు తెలియజేస్తుంది.

దేశంలోనే ప్రధానమైన రవాణా రంగం నేడు సమస్యలు సుడిగుండంలో కొట్టుమిట్టులాడుతుంది. రవాణా రంగాన్ని ఆదుకోవాలని లారీ యాజమాన్యాలు పలుమార్లు కేంద్ర బిజెపి ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా వారి సమస్యలు పెడచెవున పెట్టడాన్ని సిపిఎం ఖండిస్తుంది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం డీజిల్, పెట్రోల్ ధరలు అసాధారణంగా పెంచుతూ నేడు రవాణా రంగాన్ని సర్వనాశం చేసే విధంగా వ్యవహరిస్తుంది. ఒకొక్కక్క రాష్ట్రంలో ఒకొక్క విధంగా చమురు ధరలుంటే ఆంధ్రప్రదేశ్‌లో వాటన్నింటి కంటే భిన్నంగా చమురు ధరలు భారీగా వున్నాయి. ఏడాదికొకసారి పెంచే టోల్‌ప్లాజ్ రేట్లును, నేడు తమ ఇష్టానుసారం ఏడాదికి మూడు సార్లు పెంచడం అన్యాయం. ఇన్సూరెన్సు ప్రీమియం ప్రతి సంవత్సరం 30 నుంచి 50శాతంకు పెంచు తున్నారు. గతంలో 6వేలు వుంటే నేడు 48వేలకు పెంచడం అత్యంత దుర్మార్గం. లారీలపై భారం పెరిగితే అది సామాన్య, మధ్యతరగతిపై పెనుభారంగా మారుతుంది. దేశంలోనే అత్యంత కీలంగా వున్న లారీల ద్వారా మన దేశంలో నిత్యావసర వస్తువులు ఇతర అనేక వినిమయ వస్తువులన్నీ ఎగుమతులు దిగుమతులు జరుగుతున్నాయి. లారీలపై ఈ భారం మోపడం వల్ల నిత్యావసర వస్తువుల ధరలన్నీ విఫరీతంగా పెంచి సామాన్య, మధ్యతరగతి జీవితాలను చిన్నాభిన్నమౌతాయి. కావున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి లారీ యజమానులు సమస్యలు పరిష్కరించి బంద్‌ను విరమింపజేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది.

# సమస్యల పరిష్కారం కోరుతూ

## బైక్ ర్యాలీ నిర్వహించిన ఎస్ పి జి ఎల్ కార్మికులు

కొత్తపల్లి: గత కొంతకాలంగా రిలే నిరాహార దీక్షలు వంటావార్పు కార్యక్రమాలు చేపట్టిన ఎస్‌పిజి ఎల్ కార్మికులు గురువారం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సి ఐ టీ యు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు ఎస్‌పిజిఎల్ నుండి ఉప్పాడ మీదగా కొత్తపల్లి మండల తహసిల్దార్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ కే రత్నకుమారకి వినతి పత్రా న్ని అందజేశారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కే రత్నకుమారి మాట్లా డుతూ కార్మికుల సమస్యలను యాజమాన్య వైఖరిని కలెక్టర్‌కి ఆర్డీవోకి తెలియపరిచి సమావేశం ఏర్పాటు చేస్తామని తప్పకుండా కార్మికులకు న్యాయం జరిగేలా చేస్తామని కె రత్న కుమారి తెలియపరిచారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ రాజ్కుమార్ మాట్లాడుతూ ఎస్పీ జీఎల్ యాజమాన్యం ఏమీ తెలియని రోజు కూలీ కార్మికులతో పని చేయించడం వల్ల క్లోరిన్ వంటి విషవాయువులు లీక్ అయ్యే ప్రమాదం ఉందని అలా లీకైతే గ్రామాలు తుడిచిపెట్టుకుపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జీ వి ఎస్ ప్రసాద్, కే రాంబాబు, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులను విచక్షణా రహితంగా చితకబాదిన ప్రధానోపాధ్యాయురాలు



పిఠాపురం : స్కూల్‌కు యూనిఫాం వేసుకురాలేదని విద్యార్ధులను చితబాదిన సంఘ టన పిఠాపురంలో చోటుచేసుకుంది. విద్యార్ధి తల్లిదండ్రులు తెలిపిన విషయం ప్రకారం ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు మున్సిపల్ హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్ధులు స్కూల్ కు యూనిఫాం వేసుకురాలేదని నలుగురు విద్యార్ధులను ప్రధానోపాధ్యాయురాలు సలీనా సపర్ణ విచక్షణా రహితంగా చితకబాదింది. దీంతో విద్యార్ధులు శరీరంపై తీవ్ర గాయాలై రక్తం చిందేలా కొట్టారు. విషయం తెలుసుకున్న విద్యార్ధుల తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయురా లుని ఎందుకు కొట్టారని అడగ్గా దురుసుగా సమాధానం చెప్పడంతో ఆందోళన చేశారు. స్థానిక సాయిబాబా గుడివద్ద అఖిల భారత యువజన సమైఖ్య (ఏఐవైఎఫ్), ఆల్ ఇండియా స్టూడెంట్ ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో విద్యార్ధులు, విద్యార్ధుల తల్లిదండ్రులు రోడ్డుపై బైటాయించి రాస్తారోకో నిర్వహించారు. సుమారు గంట పాటు ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో అక్కడి నుండి ర్యాలీగా బయలుదేరి స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిం చారు. విద్యార్ధులపై విచక్షణా రహితంగా దాడి చేసిన ప్రధానోపాధ్యాయురాలిని తక్షణమే విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కమీషనర్ కార్యాలయంలో అందు బాటులో లేకపోవడంతో కార్యాలయ సిబ్బందికి ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్‌ల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. మున్సిపల్ కమీషనర్‌కు విషయం తెలియపరచి తగు చర్యలు తీసు కునేలా చూస్తామని హామీ ఇచ్చారు. దీంతో శాం తించని విద్యార్ధులు ఆమెపై చర్యలు తీసుకోక పోతే పిఠాపురంలో వున్న విద్యాసంస్థలన్ని బందుకు పిలుపునిస్తామని, తీవ్ర ఆందోళనలు చేస్తామని తెలిపారు. ఈ ధర్నాలో బాలెం కిరణ్, అధిక సంఖ్యలో విద్యార్ధులు పాల్గొన్నారు.

# డా॥ సుంకరణం శ్రీరామచంద్రముర్తికి అరుదైన పురస్కారం



అన్నవరం :విశాఖపట్నం జిల్లా వడ్డాది గ్రామానికి చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు నేషనల్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర గౌ.అధ్యక్షుడు,ఇంటెక్స్ డైరెక్టర్ డా.సుంకరణం .శ్రీరామచంద్రమూర్తి ఆయుర్వేద వైద్య రంగంలో అరుదైన పురస్కారం లభించింది. ఇటీవల విజయవాడలో రూట్స్ హెల్త్ ఫెడరేషన్ సంస్ద నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ సినీ హీరో జగపతిబాబు మరియు ఫౌండేషన్ చైర్మెన్ పి.యస్. విజయభాస్కర్ చేతుల మీదుగా శ్రీరామచంద్రముర్తి దంపతులకు ఈ అరుదైన అవార్డు అందజేశారు. ఈ అరుదైన అవార్డు రాష్ట్రంలో ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణు లలో ఒక్కరిగా శ్రీరామచంద్రమూర్తి ఎన్నికవడం ఎంతో ఆనందదాయకమైన విషయమని బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పదిలం.బెన్నబాబు అన్నారు.

ఈ సందర్భంగా పదిలం.బెన్నబాబు మాట్లాడుతూ అయన ఎంతో మంది శిష్యులను తయారు చేసి వారికి ఉపాధిని కల్పించిన ఏకైన వ్యక్తి శ్రీరామచంద్రముర్తి అని కొనియాడారు. అలా తయారు చేసిన శిష్యులలో నేను ఒక్కడి నని తెలియజేస్తూ రూట్స్ హెల్త్ ఫెడరేషన్ అవార్డు అందుకున్న శ్రీరామచంద్రమూర్తి దంప తులకు ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.

# నిత్య అన్నదాన పధకానికి రూ.లక్ష విరాళము

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం రత్నగిరి కొండపై ఎంతో ప్రతిష్టాత్మకముగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పధకానికి విజయవాడకు చెందిన ప్రదీప్ కొల్లిపర దేవస్థానం వారికి రూ.1,00,116/- అందజేశారు. దీనిపై వచ్చు వడ్డీతో ప్రతీ సంవత్సరం ఆగష్టు 17వ తేదీన జై కొల్లిపర పేరు మీద నిత్య అన్నదానం జరిపించవలసినదిగా కోరారు.

# వర్సిటీని సందర్శించిన ఐటిబిపి కమాండెంట్



విశాఖపట్నం: ఆంధ్రవిశ్వవిద్యాలయంతో ఇండో టిబెటిన్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపి) 56వ బెటాలియన్ ఆంధ్ర విశ్వవిద్యాలయంతో అవగా హన ఒప్పందం చేసుకోవడానికి ముందుకు వచ్చింది. గురువారం సాయంత్రం ఐటిబిపి 56వ బెటాలియన్ కమాండెంట్ చంద్రమోహన్ మిశ్రా వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావుతో సమావేశమయ్యారు. అవసరమైన అవగాహన ఒప్పందాలపై చర్చించారు. ఐటిబిపి ఉద్యోగులు వర్సిటీలో కోర్సుల్లో చేరడానికి ఆసక్తి చూపుతున్నా రన్నారు. వారి విద్యా సంబంధ ఉన్నతికి అవ సరమైన కోర్సులు అందించాలని సూచించారు.

వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ వర్సిటీ ఇప్పటికే రక్షణ రంగాల ఉద్యోగులకు పీజీ, డిగ్రీ, డిప్లమో, పిహెచ్‌డి ప్రోగ్రాములు నిర్వహించడానికి ఎంఓయూలు చేసుకుందన్నారు. రక్షణ రంగాల ఉద్యోగులకు ఉపయుక్తంగా దూరవిద్యలో యోగా డిప్లమో కోర్సును ప్రారంభించాలని నిర్ణయించామన్నారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ నాగేశ్వర రావుకు ఐటిబిపి కమాండెంట్ చంద్రమోహన్‌మిశ్రా జ్ఞాపికను బహూకరించారు. వీసీ నాగేశ్వర రావు చంద్రమోహన్ మిశ్రాను సత్కరించారు. కార్యక్రమంలో ఏయూ డిఫెన్స్ సంయుక్త విద్యా కార్యక్రమాల సమన్వయకర్త ఉజ్వల్‌కుమార్ ఘటక్, మీడియా రిలేషన్స్ అసోసియేట్ డీన్ డాక్టర్ చల్లా రామకృష్ణ, ఐటిబిటి అధికారి ఎన్.బాల నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ ప్రభుత్వ హయాంలోనే వివిధ అభివృద్ధి కార్యక్రమాలు

## రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు



గొలుగొండ : టీడీపీ ప్రభుత్వ హయాంలోనే వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు, రూ.3 కోట్ల 34 లక్షల 28వేల 4 వంద రూపాయల తో కోమిర పంచాయతీని అభివృద్ధి చేసినట్లు రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం గొలుగొండ మండలం కొమిర పంచాయతీలో గ్రామ దర్శిని కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం ఈ నాలుగు సంవత్సరాల్లో ఏమి చేశాం, ఇంకా ఏమి చేయాల్సి ఉందని చెప్పారు. ఇంకా ఒక సంవత్సరం కాలం ఉన్నది ఈ కాలాన్ని వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. గ్రామాలకు కావలసిన మౌళిక వసతులు కల్పించినట్లు తెలిపారు. ఈ గ్రామం జనాభా 731 మంది ఉన్నారని, ఈ గ్రామానికి 3 కోట్ల 34 లక్షల 28 వేల 4వందల రూపాయలు ఖర్చు చేసి అభివృద్ధి చేసినట్లు చెప్పారు. ఈ గ్రామం ప్రజలు ఈ గ్రామంను శుభ్రం చేసుకున్నట్లు నియోజకవర్గంలోని గ్రామాలు శుభ్రంగా ఉండాలన్నారు. ఈ గ్రామం ప్రజలు ఇచ్చిన నిధులను వినియోగించుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 55 లక్షలు మందికి ఫించనులు ఇవ్వడం జరుగుతున్నట్లు పేర్కొన్నారు. ఒంటరి మహిళలకు ఫించనులు ఇస్తున్నట్లు చెప్పారు. డ్వాక్రా గ్రూపులకు రుణాలు మాఫీ ఇంతవరకు 8 వేల రూపాయలు ఇచ్చినట్లు చెప్పారు. ఇంకా రెండు వేల రూపాయలు ఈ వచ్చే ఆగస్టు నాటికి రుణం మాఫీ చేయడం జరుగుతుందన్నారు. సంవత్సరానికి 15 రూపాయలు బీమా చెల్లిస్తే ప్రమాద వశాత్తు కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న వ్యక్తి మరణిస్తే వారి కుటుంబాలకు చంద్రన్న భీమా ద్వారా 5 లక్షల రూపాయలు ప్రభుత్వం ఇస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో సిమెంట్ రోడ్లు, 19 లక్షలు గృహాలు, చంద్రన్న పెళ్ళి కానుక కింద పెళ్ళి కానుకకు 15 రోజుల ముందు ధరఖాస్తు చేసుకుంటే పెళ్ళి నాటికి చంద్రన్న పెళ్ళి కానుక వస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతీ పథకాన్ని వినియోగించుకోవాలని చెప్పారు.బిడ్డ కడుపులో పడిన నాటి నుండి డిగ్రీ చదువుకున్నంతవరకు, చివరకు శ్మశానం వరకు అంతా ప్రభుత్వమే చూసుకుంటుందన్నారు. సాధికార మిత్ర 35 గృహాలకు తిరిగి సమాచారాన్ని సేకరించి ముఖ్యమంత్రి కి పంపిస్తున్నట్లు చెప్పారు. ఒక కుటుంబానికి నెలకు 10 వేల రూపాయలు ఆదాయం రావాలన్నదే ముఖ్యమంత్రి ఉద్దేశమని చెప్పారు. కొమిర గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఒక సిసి రోడ్డును ప్రారంభించారు. ఈ గ్రామంలో మరో రెండు సిమెంట్ రోడ్లు కావాలని సర్పంచ్ కోరగా అందుకు మంత్రి అయ్యన్న పాత్రుడు రోడ్డు మంజూరు చేశారు. ప్రభుత్వం చేస్తున్న ప్రతీ కార్యక్రమంలో మీ గ్రామ ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు, ఎంపిపిలు సుర్ల లక్ష్మి నారాయణ, రమణమ్మ, సర్పంచి కర్రి మంగ, తహసీల్దార్ అంబేడ్కర్, నర్సీపట్నం మండలం పార్టీ అధ్యక్షుడు లాలం శ్రీరంగస్వామి, టిడిపి సోషల్ మీడియా నర్సీపట్నం నియోజకవర్గం ఇంచార్జ్ ముమ్మారెడ్డి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ పాలన

## ఎమ్మెల్యే మీసాల గీత



విజయనగరం : పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని విజయనగరం శాసనసభ్యురాలు మీసాల గీత అన్నారు. గ్రామ సందర్శన కార్యక్రమాన్ని గురువారం స్థానిక గొల్లలపేట పంచాయతీ పరిధిలో ఆదర్శనగర్, బియ్యాలపేట పంచాయతీ పరిధిలో ముడిదాం గ్రామాల్లో గ్రామ సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇప్పటివరకు గ్రామంలో పరిష్కరించిన సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు గురించి ప్రజలకు కరపత్రాల రూపంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మీసాల గీత మాట్లాడుతూ పేదల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కోసం రేయంబవళ్లు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ప్రజలు ఆశీర్వదించి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని, వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించడానికి గ్రామ సందర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. పల్లెల అభివృద్ధికే గ్రామ సందర్శన కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకునివెళ్లి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రం విడిపోయి లోటుబడ్జెట్‌లో ఉన్నా అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ దూసుకెళుతోందని, ఇదంతా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన దక్షతవల్లే సాధ్యమయ్యిందన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, ఎంపిపి కెంగువ ధనలక్ష్మి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎన్ఎం రాజు, ఎఎంసి చైర్మన్ సైలాడ త్రినాథ్, గ్రంథాల సంస్థ జిల్లా చైర్మన్ బొద్దుల నర్సింగరావు, జెడ్పీటీసీ తుంపల్లి రమణ, పట్టణపార్టీ అధ్యక్షులు డా.వి.ఎస్.ప్రసాద్, వైస్ ఎంపిపి వేచలపు శ్రీనివాసరావు, జిల్లా తెలుగుయువత అధ్యక్షులు కర్రోతు వెంకటనర్సింగరావు, గ్రామ సర్పంచ్ ఈగల సత్యారావు యాదవ్ (సత్తిబాబు), ఎంపిటిసి వరలక్ష్మి, పార్టీ నాయకులు పడాల రామకృష్ణ, కెంగువ శ్రీను, చొప్ప సత్యం, ముద్దాడ చంద్రశేఖర్, మైలపల్లి పైడిరాజు, పిన్నింటి సూర్యనారాయణ, పలువురు మండల, పట్టణ పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



# సోనియాగాంధీ లెక్కల్లో వీక్

## ఆమె లెక్కలు మరోసారి తప్పవుతాయి






దిల్లీ: కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ లెక్కల్లో వీక్ అని కేంద్రమంత్రి అనంత్‌కుమార్ హెగ్డే ఎద్దేవా చేశారు. అవిశ్వాస తీర్మానంలో ఎన్డీయే ప్రభుత్వం తప్పకుండా నెగ్గుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అవిశ్వాస తీర్మానం గురించి సోనియా చేసిన వ్యాఖ్యలపై స్పందనేమిటో తెలియజేయాల్సిందిగా మీడియా ప్రతినిధులు కేంద్రమంత్రిని అడిగారు.

సోనియాజీ లెక్కల్లో వీక్. 1996లో కూడా వాళ్లు ఇదే విధంగా లెక్కించారు. కానీ ఏం జరిగిందో అందరికీ తెలిసిందే. వారి లెక్కలు మరోసారి తప్పుతాయి. పార్లమెంటు లోపలా, బయటా మోదీ ప్రభుత్వానికి సంపూర్ణ మెజారిటీ ఉంది. అన్ని వైపుల నుంచి మోదీకి మద్దతు ఎలా వస్తుందో మీరందరూ చూస్తారు అని ఆయన పేర్కొన్నారు. 1999లో సోనియాగాంధీ చేసిన వ్యాఖ్యలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. 272 మంది మద్దతు ఉందని, ఇంకా మద్దతు తెలిపే వాళ్లు ఉన్నారని ఆమె చెప్పారు.. కానీ అప్పుడు ఏం జరిగింది. వాజ్‌పేయీ ప్రభుత్వంపై పెట్టిన అవిశ్వాస తీర్మానంలో భాజపా ఒక్క ఓటు తేడాతో ఓడిపోయినప్పటికీ.. కాంగ్రెస్ మాత్రం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేక పోయింది అని ఆయన పేర్కొన్నారు. అవిశ్వాస తీర్మానంలో తాము తప్పకుండా నెగ్గుతామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. శివసేన కూడా తమకే మద్దతు ఇస్తుందని అన్నారు. ఇక భాజపాలోనే ఉంటూ సొంత పార్టీపై విమర్శలు చేసే ఎంపీ శతృఘ్నసిన్హా కూడా అవిశ్వాస తీర్మానానికి వ్యతిరేకంగానే ఓటు వేయనున్నారు.

మరోవైపు మోదీ ప్రభుత్వంపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గుతామని కాంగ్రెస్ విశ్వాసం వ్యక్తం చేసింది. అవిశ్వాస తీర్మానం నెగ్గడానికి సరైన సంఖ్యా బలం లేదు కదా అని విలేకర్లు నిన్న సోనియాను ప్రశ్నించగా.. మాకు సంఖ్యా బలం లేదని ఎవరు చెప్పారు? అని ప్రశ్నించారు.

1996లో భాజపా ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించడంతో వాజ్‌పేయిని ప్రధానిగా ఎన్నుకున్నారు. కానీ లోక్‌సభలో విశ్వాసం పొందలేక ఆ ప్రభుత్వం 13రోజుల్లోనే కూలిపోయింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన దేవెగౌడ, గుజ్రాల్ ప్రభుత్వాలు కూడా ఇదే తరహాలో పడిపోయాయి.

# చినుకుపడితే వెదురుపల్లి రోడ్డుపై చిక్కులే



నాతవరం : మండలంలోని వెదురుపల్లి, గుమ్మిడిగొండ రహదారి చినుకుపడితే చిత్తడిగా మారుతోంది. రోడ్డంతా బురద మయం అవుతుండటంతో వాహనచోదకులు కష్టాలు వర్ణణా తీతంగా మారుతున్నాయి.

రెండేళ్ల క్రితం వెదురుపల్లి రహదారికి కోటి రూపాయల నిధులు మంజూరైనట్టు అధికారులు చెబుతున్నారు. అయితే రోడ్డు మధ్యలో చిన్న వంతెన ఏర్పాటుకు సాంకేతిక ఇబ్బంది ఎదురు కావడంతో పనులు నిలిచిపోయాయని పేర్కొంటున్నారు. ఈ సమస్యపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ట్రేడ్ యూనియన్ సోషల్ రెస్పాన్సిబులిటి

# వికలాంగుల పాఠశాలలకు కావల్సిన సామాగ్రి పంపిణీ






విశాఖపట్నం: కోరమాండల్ ఫెర్టిలైజర్స్ కంపెనీలో యూనియన్ ఆధ్వర్యంలో ట్రేడ్ యూనియన్ సోషల్ రెస్పాన్సిబులిటీ ద్వారా 5లక్షల విలువైన 25 ట్రై సైకిల్స్, స్కాలర్ షిప్స్, వికలాంగుల పాఠశాలలకు కావల్సిన సామాగ్రిని జిల్లా జాయింట్ కలెక్టర్ జి.సృజనతో పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 5లక్షల విలువైన వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ జి.సృజన మాట్లాడుతూ ట్రేడ్ యూనియన్ అంటే పోరాటాలు కోసమే అను కుంటారు. కాని కోరమాండల్ ఫెర్టిలైజర్స్‌లో ఆదర్శవంతమైన సామాజిక సేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు యూనియన్‌ను అభినందించారు. కమ్యూనిటీ సోషల్ రెస్పాన్స్ బులిటీని లాభాలున్న సంస్థలు నిర్వహిస్తుంటాయని, కాని కార్మికులు తమ విరాళాలతో ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయం. దీనికి యాజమాన్యం నుండి కూడా నిధులు సమకూర్చడం చుట్టుప్రక్కల ప్రాంతాల అభివృద్ధికి తోడ్పడుతుందని చెప్పారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింతగా పెరగాలని ఆకాంక్షించారు. యూనియన్ అధ్యక్షులు సిహెచ్. నరసింగరావు ఈ కార్యక్రమా నికి అధ్యక్షత వహిస్తూ గత 10 సంవత్సరాల నుంచి కోరమాండ్ కంపెనీల్లో రక్తదానం నిరవదికంగా జరుగుతుందని తెలియజేశారు. కార్మికులు అధికారులతో కలిపి 580 మంది వున్న ఈ పరిశ్రమలో 252 మంది రక్తదానం చేయడం గొప్ప విషయమన్నారు. సిఎస్ఆర్ కార్యక్రమం యూనియన్ ద్వారా నిర్వహించడం రాష్ట్రంలోనే ప్రత్యేకంగా చెప్పవచ్చు. కోరమాండల్ ఫెర్టిలైజర్స్‌లో ఒకే యూనియన్ ఒకే పరిశ్రమ అనే విధానం గత 49ఏళ్ళ నుంచి కొనసాగుతున్నది.

ఈ కార్యక్రమంలో ఎయు మాజీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కె.వి.రమణ ప్రధాన అతిధిగా పాల్గొన్నారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి బాషా వివిధ సంస్థలకు తీసుకున్న వస్తువులను పంపిణీ నిర్వహించారు. కంపెనీ వైస్ ప్రెసిడెంట్లు ఎం.కుమరేషన్, అమీర్ అల్వీ, జయశ్రీ సతగోపన్‌లు, ఆర్.వి.సుబ్రమణ్యం కంపెనీ యాజమాన్యం తరుపున పాల్గొన్నారు.

## వేలానికి ధోనీ జెర్సీ..!

# క్యాన్సర్ బాధితులకు చేయూత




ఈ ఏడాది ఐపీఎల్ సమయంలో ధోనీ స్నీకర్స్ చాక్లెట్ యాడ్‌లో పోరాట యోధుడిగా కనిపించి సందడి చేసిన సంగతి గుర్తు ఉండే ఉంటుంది కదా! ఆ యాడ్‌లో ధోనీ ధరించిన ఏడో నంబర్ పసుపు రంగు జెర్సీతో పాటు పోరాట యోధుడి వేషంలో ధరించిన వస్త్రాలను వేలంలో ఉంచారు. పోరాట యోధుడి డ్రస్‌పై ధోనీ ఆటోగ్రాఫ్ కూడా ఉంది. ఆగస్టు 9వరకు ఈ వేలం జరగనుంది. ప్రస్తుతం రూ.22,000 వద్ద వేలం కొనసాగుతోంది.






ముంబయి: అభిమాన క్రికెటర్లు ధరించిన జెర్సీలు, వారు వాడే బ్యాట్‌లు, హెల్మెట్, గ్లౌజులను దక్కించుకోవాలని అభిమానులు ఎదురుచూస్తూ ఉంటారు. ఇప్పుడు ధోనీ ధరించిన జెర్సీతో పాటు మరికొన్ని వస్తువులను సాల్ట్ స్కాట్ సంస్థ నిర్వాహకులు వేలానికి అందుబాటులో ఉంచారు. ఇంకెందుకు ఆలస్యం మీరు త్వరపడండి. ఆగస్టు 9 వరకు ఈ వేలం జరగనుంది.

# మిలీనియం మార్చ్‌కు

## ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోతే తీవ్ర పరిణామాలు తప్పవు

### - మాజీ ఎంపీ జి.వి. హర్షకుమార్



రావులపాలెం: ఎస్సీ, ఎస్టీలపై అనాగరికంగా జరుగుతున్న దాడులు నేపథ్యంలో మనమంతా సంఘటితమై ప్రతిఘటించి ప్రభజంనమై దళిత జన గళం దిక్కులు పిక్కటిల్లేలా వినిపించాలని పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఇందిరా కాలనీ కమ్యూనిటీ హాల్‌లో కొత్తపేట నియోజకవర్గ ఎస్సీ, ఎస్టీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో జరిగిన మిలీనియం మార్చ్ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిధిగా మాజీ పార్లమెంట్ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఎస్సీ, ఎస్టీలపై నానాటికీ దాడులు అధికమవుతున్నా సుప్రీంకోర్టు అట్రాసిటీ యాక్ట్‌ను నిర్వీర్యం చేస్తూ ఇచ్చిన వ్యతిరేక తీర్పుకు నిరసన ప్రదర్శన మిలీనియం మార్చ్ ద్వారా అమరావతిలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇదంతా కేంద్ర ప్రభుత్వం కనుసన్నలలో ఇచ్చిన తీర్పేనని అభిప్రాయం వ్యక్తం చేశారు. మిలీనియం మార్చ్ భగ్నం చేయడానికి ప్రభుత్వాలు ఆటంకం కలిగిస్తే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుం దని హర్షకుమార్ హెచ్చరించారు. అమరావతిలో జరిగే నిరసన కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి సర్పం చ్ లు, ప్రజాప్రతి నిధులు, మాల,మాదిగ న్యాయవాదులు, ఉపాధ్యా యులు, జక్కల అరుణ్ కుమార్, మోర్త వెంకటేశ్వరరావు, ఎమ్.పి.టి.సి కొండేపూడి రామకృష్ణ, సాకా కిరణ్, మార్పు డైరక్టర్ మాకా రాజేంద్రన్, యార్లగడ్డ సత్తిబాబు, చిర్రా నాగరాజు, గెడ్డం శ్రీను, మాసాబత్తుల ఆనందరావు, నెల్లి లక్ష్మిపతి, తాళ్ల డేవిడ్, గుండ్రపు గోపాలకృష్ణ, పాలంగి రవిచంద్ర, పోతుమూడి శేషారత్నం, గాడి క్రిష్టాఫర్, కోనాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల భర్తీకి టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్లు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు తీపి కబురు చెప్పింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ), బేవరేజెస్ కార్పొరేషన్లలో ఉద్యోగాల భర్తీకి రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) రెండు వేర్వేరు ప్రకటనల్ని విడుదల చేసింది.

జీహెచ్ఎంసీలో 124 బిల్ కలెక్టర్లు, రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్‌లో 78 ఖాళీల భర్తీకి ప్రకటన జారీచేసింది. ఈ రెండు ఉద్యోగాలకు రాష్ట్రప్రభుత్వం రెండేళ్ల క్రితమే అనుమతులు ఇచ్చినా రోస్టర్, సిలబస్, పరీక్ష ధానం, సర్వీసు నిబంధనలు రూపొందించడంలో జాప్యమైంది. వీటిని గ్రూప్ -4లో విలీనం చేయాలని భావించినా ఆయా పోస్టుల సర్వీసు నిబంధనలు వేరుగా ఉండటంతో ప్రత్యేక ప్రకటనలు ఇవ్వాలని టీఎస్‌పీఎస్సీ నిర్ణయించింది. మరోవారంలో హెల్త్ అసిస్టెంట్, శానిటరీ సూపర్‌వైజర్ ఉద్యోగాలతో 85 ఉద్యోగాలకు మరో ప్రకటన ఇచ్చేందుకు కసరత్తు పూర్తిచేసింది.

హెల్త్ అసిస్టెంట్ ఉద్యోగాలకు ఇంటర్ బయాలజీ, శానిటరీ సూపర్‌వైజర్‌కు డిగ్రీ బయాలజీ అర్హతలుగా ఉండే అవకాశం ఉంది.

# బోకం శ్రీనివాస్ మరిన్ని ప్రజోపయోగ కార్యక్రమాలు చేపట్టాలి

- ఘనంగా పుట్టినరోజు వేడుకలు
- పలు సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు
- భారీ అన్నదాన కార్యక్రమాలు
- హాజరైన రాజకీయ, వ్యాపార ప్రముఖులు



ప్రత్యేక ఆకర్షణగా సినీ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రముఖ సినీ తార హంసా నందిని చేసిన నృత్యాలు యువతను ఉర్రూతలూగించాయి. అలాగే డి-10 నృత్యకార్యక్రమాలు నిలిచాయి.

విశాఖపట్నం / సబ్బవరంః ప్రముఖ వ్యాపారవేత్త, సంఘ సేవకుడు, వైఎస్ఆర్ సీపీ నాయకుడు బోకం శ్రీనివాస్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన స్వగ్రామమైన సబ్బవరం మండలం తవ్వవానిపాలెంలో బోకం శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస యూత్ ఆధ్వర్యంలో తమ నాయకుని జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు, సామాజిక కార్యక్రమాలు, భారీ అన్నదానాలు నిర్వహించారు.

సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా గ్రామీణ క్రీడలలో భాగమైన ఎడ్లబండి పందాలు, గుర్రం పందాలుతోపాటు యువతలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు దోహదపడే క్రికెట్, వాలీబాల్, ఫుట్‌బాల్ , టెన్నిస్, తదితర క్రీడలు నిర్వహించారు. దీంట్లో యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విజేతలకు బహుమతి ప్రదానం గావించారు.

ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు గుడివాడ్ అమర్‌నాథ్ మాట్లాడుతూ యువకుడు, విద్యావేత్త అయిన బోకం శ్రీనివాస్ జన్మదిన వేడుకలకు తాను హాజరు కావడం ఎంతో ఆనందాన్ని ఇస్తోందన్నారు. జాతి, కుల, మతాలకు అతీతుడే నిజమైన నాయకునిగా బోకం శ్రీనివాస్ నిలిచారన్నారు. సామాజిక కార్యక్రమాలలో భాగంగా పలువురు కార్యకర్తలకు, కళాకారులను సన్మానించారు. పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు.

జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో వైకాపా అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ సమన్వయకర్త ఇన్‌ఛార్జి వరుదు కల్యాణి, విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త వంశీకృష్ణ శ్రీనివాస్, వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధి కొయ్య ప్రసాద రెడ్డి, వైకాపా నాయకుడు చొక్కాకుల వెంకటరావు, పెందుర్తి సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్ రాజ్ అంతకాపల్లి సర్పంచ్ చొక్కాకుల గోవింజద్, వ్యాపారావేత్తలు శ్రీనివాస రెడ్డి, బగాది ఉదయ్ కుమార్, సూరిశెట్టి లక్ష్మణ్, బి. రమేష్‌బాబు, తదితరులున్నారు.

## క్యాడర్ ఉంది.. బలం ఉంది.. గెలుపు ముందే ఉంది

విశాఖపట్నం: ఉత్తర నియోజకవ ర్గంలో తెలుగుదేశంపార్టీకి మరే ఇతర పార్టీలకు లేనంత బలమైన క్యాడర్ ఉందని పర్యావరణ ప్రేమికులు, తెలుగుదేశంపార్టీ నాయకులు, స్వాతి ప్రమోటర్స్ ఛైర్మన్ మేడపాటి కృష్ణారెడ్డి భావించారు. గురువారం నియోజక వర్గంలో 14వవార్డు, వివేకానంద కల్యాణ మండపంలో జరిగిన తెలుగు దేశంపార్టీ గ్రామదర్శిని కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రధాన ప్రసంగం చేశారు.

ఈ సందర్భంగా స్వాతి కృష్ణ రెడ్డి మాట్లాడుతూ ఉత్తర నియోజక వర్గంలో అత్యంత బలమైన పార్టీ క్యాడర్ ఉందని గుర్తు చేశారు. క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా చంద్రబాబునాయుడు అందిస్తున్న ఆదర్శ, ప్రజా సంక్షేమ పాలనను గుర్తు చేద్దామన్నారు. తాను చేస్తున్న ప్రతి సేవా కార్యక్రమాలకు తెదేపా వ్యవస్థాపకులు దివంగత ఎన్టీఆర్, నేటి విజన్ ఉన్న దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్ఫూర్తిగానే నిర్వహిస్తున్నట్లు గా స్వాతి కృష్ణారెడ్డి వ్యక్తం చేశారు.

పాలనలో టెక్నాలజీని అమలు చేసి దేశ రాజకీయాలలోనే కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన మంత్రి నారా లోకేష్ ప్రజలకు ప్రయోజనాల అందించాలనుకునే తన వంటి వారికి, యువతరానికి ఔత్సాహికులకు నిలువెత్తు సేవా దర్పణమన్నారు. ఇప్పటినుండే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిని చేయడంలో అందరూ భాగస్వాములం అవుదామని, అదే లక్ష్యంగా సమిష్టి కృషితో కలిసి సాగుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పైలా ముత్యాలనాయుడు, 14వవార్డు అధ్యక్షులు గుజ్జు మురళీకృష్ణారెడ్డి, 11వవార్డు అధ్యక్షులు ధర్మ, ఇతర నేతలు ఈతలపాక సుజాత, దువ్వారపు రామారావు, సంజీవనాయుడు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సహ పంక్తి భోజన కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు స్థానిక ప్రజలతో పాటు స్వాతి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

స్వాతి కృష్ణారెడ్డి




## అన్ని పార్టీల ఎంపీలకు బాబు లేఖ

అమరావతి: దేశంలోని అన్ని పార్టీల ఎంపీలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖ రాశారు. లేఖతో పాటు విభజన చట్టం అమలుకు సంబంధించిన బుక్‌లెట్‌ను పంపారు.

2014 ఎన్నికల హామీలను నెరవేర్చకుండా ఏపీని భాజపా మోసం చేసిందన్న ఆయన.. తిరుపతి, నెల్లూరు సభల్లో హోదాపై ప్రధాని అభ్యర్థిగా మోదీ ఇచ్చిన హామీ నెరవేర్చలేదని సీఎం లేఖలో పేర్కొన్నారు.

ప్రత్యేక హోదాతో పాటు 18 అంశాలు అపరిష్కృతంగా ఉన్నాయని.. విభజన హక్కుల సాధన కోసమే అవిశ్వాసం నోటీసు ఇచ్చామన్నారు. ఏపీకి జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించేందుకే అవిశ్వాసం నోటీసులిచ్చామని.. అవిశ్వాసానికి అందరూ మద్దతు తెలపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖలో కోరారు.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750

## ధోనీ బంతి ఎందుకు తీసుకున్నాడంటే..!

### రిటైర్మెంట్ వార్తలపై క్లారిటీ ఇచ్చిన రవిశాస్త్రి



లీడ్స్: భారత క్రికెట్ జట్టు మాజీ సారథి మహేంద్ర సింగ్ ధోనీ ఇంగ్లాండ్‌తో చివరి వన్డే అనంతరం ఫీల్డ్ అంపైర్ల నుంచి మ్యాచ్ బంతిని తీసుకోవడంపై ఇప్పుడు సర్వత్రా చర్చ నడుస్తోంది. అంతర్జాతీయ క్రికెట్‌కు పూర్తిగా గుడ్‌బై చెప్పేయబోతున్నాడా? త్వరలోనే అతడి నుంచి ప్రకటన రాబోతోందా? అని అభిమానుల్లో సందేహాలు నెలకొన్నాయి. దీనిపై తాజాగా భారత జట్టు కోచ్ స్పందించారు. ఇప్పట్లో ధోనీ రిటైర్మెంట్ ఆలోచన ఏమీలేదని తేల్చి చెప్పాడు. తాజాగా రవిశాస్త్రి మీడియాతో మాట్లాడుతూ... ధోనీ రిటైర్మెంట్ ప్రకటించడం లేదు. ఆ వార్తలన్నీ అవాస్తవం. అతను ఎక్కడికీ వెళ్లడు. లీడ్స్‌లో ఇంగ్లాండ్‌తో చివరి వన్డే అనంతరం ధోనీ ఫీల్డ్ అంపైర్లను అడిగి బంతిని తీసుకున్నది నిజమే. ఆ బంతిని బౌలింగ్ కోచ్ భరత్ అరుణ్‌కు చూపించేందుకు మాత్రమే తీసుకున్నాడు. అంతేకానీ, రిటైర్మెంట్ యోచనలో ఉండి తీసుకోలేదు. భరత్‌కు ఆ బంతిని చూపించి మ్యాచ్‌లో పడిన ఇబ్బందులు గురించి చర్చించడానికి ధోనీ అలా చేశాడు. ఇంగ్లాండ్ పిచ్‌లపై ఓ అవగాహన కోసమే ధోనీ ఇలా చేశాడు. వచ్చే ఏడాది ఇంగ్లాండ్‌లోనే ప్రపంచకప్ జరగనుంది. అంతేకాదు త్వరలో ఇరు జట్ల మధ్య టెస్టు సిరీస్ కూడా జరగనుంది. ఇవన్నీ పరిగణనలోకి తీసుకునే ధోనీ పరిస్థితులపై బౌలింగ్ కోచ్ భరత్‌తో చర్చించడానికే బంతిని తీసుకున్నాడు అని రవిశాస్త్రి తెలిపాడు. భారత్-ఇంగ్లాండ్ మధ్య ఆగస్టు 1 నుంచి తొలి టెస్టు ప్రారంభంకానుంది. ఇరు జట్ల మధ్య మొత్తం ఐదు టెస్టులు జరగనున్నాయి.

## సరైన మార్గంలోనే భారత ఆర్థిక వ్యవస్థ



దిల్లీ: ఆసియా దేశాల్లో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలిచిందని ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్(ఏడీబీ) అభిప్రాయపడింది. 2018-19 ఆర్థిక సంవత్సరానికి గానూ.. వృద్ధి రేటు అంచనాలను అందుకునేందుకు భారత్ ఆర్థిక వ్యవస్థ సరైన మార్గంలో పయనిస్తోందని పేర్కొంది. ఈ మేరకు ఏషియన్ డెవలప్‌మెంట్ ఔట్‌లుక్‌లో ఏడీబీ తన అభిప్రాయాలను పొందుపరిచింది. అమెరికాతో వాణిజ్య యుద్ధ ఆందోళనలు నెలకొన్నప్పటికీ.. ఆసియా, పసిఫిక్ ప్రాంత దేశాల ఆర్థిక వ్యవస్థ స్థిరమైన అభివృద్ధి దిశగా సాగుతోంది. దక్షిణాసియా వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంగా నిలిచింది. ఇక మొత్తం ఆసియా దేశాల్లో భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా వృద్ధి చెందుతోంది. ఆ దేశ ఆర్థిక వ్యవస్థ సరైన మార్గంలో ఉంది. బ్యాంకింగ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు తీసుకుంటున్న చర్యలు, పన్ను సంస్కరణలతో 2018 ఆర్థిక సంవత్సరంలో 7.3శాతం వృద్ధిరేటు, 2019 ఆర్థిక సంవత్సరంలో 7.6శాతం వృద్ధిరేటు అంచనాలను భారత్ అందుకోగలదు అని ఏడీబీ నివేదికలో పేర్కొంది.

## చంద్రబాబు ఫోర్త్ జెండర్

న్యూఢిల్లీ: ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. చంద్ర బాబు ఫోర్త్ జెండర్ అని...ఆడ, మగ, నపుంసక కాని మరో జీవి అని వ్యాఖ్యానించారు. ఫోర్త్ జెండర్ అంటే ప్రకృతి కార్యంలో కూడా డ్యుయల్ రోల్ ప్లే చేసే వ్యక్తి అని, చంద్రబాబు ఏపీకి సీఎంగా ఉంటూ ఫోర్త్ జెండర్‌గా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు రంగులు మార్చుతారని ఎంపీ విమర్శించారు.

## చంద్రబాబుపై విరుచుకుపడిన కన్నా



గుంటూరు: సీఎం చంద్రబాబుపై మరోసారి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ విరుచుకుపడ్డారు. అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే టీడీపీ అవిశ్వాసం నాటకం ఆడుతోందని ధ్వజమెత్తారు. కేంద్రంపై చంద్రబాబు అధర్మ పోరాటం చేస్తున్నారని మండిపడ్డారు. నాలుగేళ్ళుగా చంద్రబాబు కేంద్రం నుంచి నిధులు తెచ్చుకుంటూ.. ఇప్పుడేమో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com